# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL, JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2016-17

STUDENT STUDY PROJECT

Title: "డా॥ సి.నా.రె. జీవితం - రచనలు"

Presented by:-

1. Saritha - 3024-14-114-559 - BAEPML III yr
2. Swaroopa - 3024-14-114-597 - BAEPML III yr

HEAD
Department of Telugu
M.A.L.D. Govt. Arts & Scince College
GADWAL, Mahabubnagar (Dist.)

Scanned with CamScanner

## -: డాక్టర్ సి. నారాయణరెడ్డి :-

**పరిచయం:-**



డా॥ సి.నా.రె

సి.నా.రె.గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు కవి, సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకుగాను ఆయనకు 1988 లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠపురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా కూడా నియమితుడయ్యాడు. తెలుగు చలన చిత్ర రంగంలో ఆయన రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

పుట్టిన తేదీ : 29 జూలై, 1931

పుట్టిన స్థలం : కరీంనగర్

మరణించిన తేదీ : 12 జూన్, 2017

మరణించిన స్థలం : హైదరాబాద్

**బాల్యం - విద్యాభ్యాసం:-**

సి. నారాయణరెడ్డి 1931, జూలై 29 (అనగా ప్రజోత్పత్తి సంవత్సరం నిజ ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజు) న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేట్లో జన్మించాడు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధి బడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల పట్ల ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. అప్పట్లో తెలుగు ఒక ఐచ్ఛికాంశంగానే ఉండేది. హైదరాబాదు లోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఎ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందాడు. విద్యార్థిగా శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో అనేక గ్రంథాలు చదివాడు.

Scanned with CamScanner

## కుటుంబం :-

ఆయనది బాల్య వివాహం. భార్య పేరు సుశీల. నలుగురు కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి. భార్య మరణానంతరం ఆమె పేరు మీద ప్రోత్సాహక మహిళా సాహితీకారులకు ఏటా అవార్డులు అందించారు సినారె.

## ఉద్యోగం - రచనా ప్రస్థానం :-

ఆరంభంలో సికింద్రాబాదు లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి ఆటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా పని చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు. విశ్వనాథ సత్యనారాయణ తరువాత జ్ఞానపీఠ పురస్కారం పొందిన తెలుగు సాహితీకారుడు ఆయనే. విశ్వంభర కావ్యానికి ఆయనకి ఈ అవార్డు లభించింది.

ఆయన ప్రధానంగా కవి అయినప్పటికీ ఆ కలం నుంచి పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్రా కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు, గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు మొదలైనవి వెలువడ్డాయి. కళాశాల విద్యార్థిగా శోభ పత్రికకు సంపాదకత్వం వహించారు. రోచిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచించేవాడు. సినారె కవిత తొలిసారి జనశక్తి పత్రికలో అచ్చయింది. విద్యార్థి దశలోనే ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం వంటి పద్యం నాటికలు, భలే శిల్పాలు తదితర సాంఘిక నాటకాలు రచించాడు. 1953 లో నవ్వని పువ్వు సంగీత నృత్య నాటిక ప్రచురితమైంది. అది సినారె తొలి ప్రచురణ. వెంటనే జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వెలువడ్డాయి.

రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. అతని పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొందింది.

సినారె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ, మలయాళం, ఉర్దూ, కన్నడం మొదలైన భాషల్లోకి అనువాదమయ్యాయి. అతను స్వయంగా హిందీ, ఉర్దూ భాషల్లో కవితలల్లారు. అమెరికా, ఇంగ్లండు, గ్రీస్, రష్యా, జపాన్, కెనడా, ఇటలీ, డెన్మార్క్, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లేవియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలు సందర్శించారు. 1990 లో యుగోస్లేవియా లోని స్ట్రూగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నాడు.

రచయితగానే కాక అతను తెలుగు సాహిత్య పత్రిక స్రవంతి సాహిత్య మాసపత్రిక స్థాపించారు. వేమూరి ఆంజనేయశర్మ, చిరావూరి సుబ్రహ్మణ్యంతో పాటుగా సినారె పత్రికకు ప్రధాన సంపాదకత్వం వహించారు.

## పురస్కారాలు :-

- 1988 వ సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం.
- ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి
- కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి
- భారతీయ భాషా పరిషత్ బహుమతి
- రాజలక్ష్మీ బహుమతి
- సోవియట్ - నెహ్రూ బహుమతి
- ఆశాన్ బహుమతి
- పద్మశ్రీ బహుమతి
- పద్మభూషణ్ బహుమతి
- ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యంలో డాక్టరేటు డిగ్రీ.
- ఉత్తమ పాట రచయిత - ఇదిగో రాయలసీమ గడ్డ, సీతయ్య చిత్రాలకు నంది పురస్కారం.
- 2011 లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం.

Scanned with CamScanner

- డా. బోయి భీమన్న జీవన సాఫల్య పురస్కారం - 2 లక్షల నగదు, ప్రశంస పత్రం.

ఆంధ్ర, కాకతీయ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మధుర, నాగార్జున విశ్వ విద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం.

## పదవులు :-

విద్యారంగంలోనూ, పాలనా పరంగా ఎన్నో పదవులు నిర్వహించారు.

1) ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు (1981)
2) అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1985)
3) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. ఉపాధ్యక్షులు (1989)
4) ఆంధ్ర ప్రభుత్వం సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు (1992)
5) రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షుడిగా ఏడేళ్ళు.

భారత రాష్ట్రపతి ఆయన్ని 1997 లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేశారు. ఆరేళ్ళ పాటు సభలో ఆయన ప్రసంగాలు, చర్చలు, ప్రస్తావనలు అందరి మన్ననలను అందుకున్నాయి. 1993 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు రూపొందించి తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడ్డారు.

## రచనలు :-

### కవిత్వం :-

- విశ్వంభర
- మనిషి - చిలుక
- ముఖాముఖీ
- భూగోళమంత మనిషి
- దృక్పథం
- కలం సాక్షిగా

- కలిసి నడిచే కలం
- కర్పూర వసంతరాయలు
- మట్టి మనిషి ఆకాశం
- మంటలూ మానవుడూ - కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1973)
- తేజస్సు నా తపస్సు
- నాగార్జున సాగరం
- విశ్వనాథ నాయకుడు
- కొనగోటి మీద జీవితం
- రెక్కల సంతకాలు
- వ్యక్తిత్వం

## వ్యాసాలు :

- అజంతా సుందరి : 1955 లో సినారె ఈ సంగీత రూపకాన్ని రచించారు. 1953 లో తన ఆలోచనగా నవ్వని పువ్వు అను సంగీత ప్రధానమైన రూపకాన్ని వెలువరించారు వెను వెంటనే రచించిన రూపకాల్లో ఇదే ఒకటి. ప్రఖ్యాత అజంతా శిల్పాలను చెక్కే కాలంలో శిల్పుల జీవితాన్ని ఆధారం చేసుకొని రచించిన సంగీత రూపకం.
- వెన్నెల వాడ.

## సినీ ప్రస్థానం:

### సినిమా పాటలు :

సి. నారాయణ రెడ్డి 1962 లో గులేబకావళి కథలోని పాటద్వారా సినిమా రంగంలోకి అడుగు పెట్టారు. నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని అనే పాటతో పేరుపొందారు. తర్వాత చాలా సినిమాల్లో మూడు వేలకు పైగా పాటలు రాశారు.

## ప్రశంసలు:

డా. సి. నారాయణరెడ్డి గురించి ప్రముఖుల ప్రశంసలను చూస్తే సుందరయ్య ఇలా ఉదహరించాడు.

• చేరా- ఇప్పటి కవుల్లో నారాయణరెడ్డిగారికున్నంత శబ్దస్ఫూర్తి ఉన్నవాళ్లు ఎక్కువ మంది లేరు. శబ్దస్ఫూర్తి అంటే శబ్ద సుందర ధ్వని స్ఫూర్తి. అంతేకాదు. ఆ శబ్దాలను అల్లే శక్తి మహాద్భుతమైనది. శబ్దాలకు రంగు, రుచి, వాసన కల్గించే ఆల్కెమి ఏదో సినారె దగ్గర ఉండి ఉండాలి. అది అనిర్వాచ్యం. అది పరిశోధనకందదు.

• ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం - "విశ్వమానవ హృదయాంతరాళాల్లోని చైతన్య జలపాతాల సవ్వడిని, విప్లవ జ్వాలల వేడిని రంగరించి కవితా జగత్తులో మానవతా దృక్పథానికి మేల్మి రూపాన్ని దిద్దుతున్న శిల్పి సి. నారాయణరెడ్డి. పద్యం నుండి గేయానికి, గేయం నుంచి వచనానికి అభ్యుదయాన్ని సాధిస్తూ పట్టింది బంగారంగా, పలికింది కవిత్వంగా ప్రగతి సాధిస్తున్న కవిచంద్రుడు రెడ్డిగారు. మనిషిలోని మమతను, బాధను, కన్నీటిని, మున్నీటిని, అంగారాన్ని, శృంగారాన్ని, వియోగాన్ని, విప్లవాన్ని కవితల్లో కీర్తించడం రెడ్డిగారి మతం".

• సాహిత్య చరిత్ర రచయిత డాక్టర్ జి. నాగయ్య - "ప్రణయ కవిత్వమును, చారిత్రక గాథలను రచించి ప్రఖ్యాతులైన సి. నారాయణరెడ్డిగారు పద్యమును, గేయమును చక్కగా నడిపించగల దిట్టలు. ఛందోరహస్యము తెలిసిన నారాయణరెడ్డి ఆధునిక యుగధర్మమున కనుగుణముగా ప్రగతి మార్గములో పయనించి వచన కవిత్వమును స్పృశించి చక్కని గేయాలు రచించి వాటిని సంపుటాల కెక్కించాడు...

నారాయణరెడ్డి కవితలలో మధ్యతరగతివారి కష్టసుఖాలే ఎక్కువగా కనబడతాయి... కులమతమ్ముల ఉక్కు కోటల, నలిగిపోయెడు మాలలంగని, అల్లాడే కంటనీరు ఉన్నట్టి పేదల మనసు నిండిన ఆర్తి అతను గుర్తించక కైమోడ్పు ఘటించాడు. ఆకలి పోరాట కేకలు పెట్టిన, ఆరని బాధల అంచుల పుట్టిన జ్వాలా శిశువుగా వీరు కొలిచి అభివందించారు.

• వచన కవితా పితామహుడు కుందుర్తి ఆంజనేయులు -
"నారాయణరెడ్డి తెలంగాణా రెండంచుల పదును గల కత్తి. కవిత్వంలో అగ్గి చల్లగలడు, అమృతం కురిపించగలడు."

Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
# JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2016-17

## STUDENT STUDY PROJECT

Title: "తెలుగు కవుల – కలం పేర్లు"

Presented by:-

1. MD. Naseer - 3024-14-114534 - BA EPML III yr
2. Prabhukar - 3024-14-114541 - BA EPML III yr

HEAD
Department of Telugu
M.A.L.D, Govt. Arts & Scince College
GADWAL, Mahabubnagar (Dist.)

Scanned with CamScanner

రచనలు చేసే సాహితీవేత్తలు తమ రచనలను ప్రకటించే వేరే పేర్లను 'కలం పేరు' అంటారు. రచనల్లో ప్రముఖులైన రచయితల మారుపేర్లను కలం పేర్లని వ్యవహరిస్తారు.

చరిత్ర:

కలం పేర్లకు సాహిత్యంలో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. సంస్కృత సాహిత్యంలో పలువురు రచయితలు కూడా వివిధ కారణాలతో సంచరించినట్లుగా సాహిత్యంలో కథలు ఉన్నాయి. అనంతర కాలంలో తెలుగు కవులు తమ భావజాలాలకు అనుగుణంగా పేర్లను పెట్టుకున్న సందర్భాలు ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తాయి. కంచర్ల గోపన్న తనకు రామునిపై ఉన్న భక్తిని ప్రదర్శించేలా 'రామదాసు' అనే దీక్షానామంతో రచనలు చేశారు.

కారణాలు:-

ప్రక్రియను బట్టి, స్థితిగతులను బట్టి సాహిత్యకారులు కలం పేర్లు వాడడానికి ఎన్నో పేర్లు ఉన్నాయి (కారణాలు). కలం పేర్లు వాడేందుకు రచయితలను ప్రేరేపించే వివిధ కారణాలు

→ రచయితల ప్రాచుర్యం వల్ల కొత్తగా చేపట్టబోయే ప్రక్రియపై పూర్వరచనల ప్రభావాలు పడకుండా ఉండేందుకు. ఉదాహరణకు ముళ్ళపూడి వెంకటరమణ కథలు, సినీసమీక్షలు వంటి వాటిలో లబ్ధప్రతిష్ఠుడయ్యాక 'గిరీశం లెక్చర్లు' అనే ప్రక్రియను ప్రారంభించేందుకు ఎస్. పార్థసారథి అనే పేరు ఎంచుకుని రాశారు. అప్పటికే స్వంతపేరుతో ప్రతిష్ఠ మూటగట్టుకుని ఉండడంతో దానికే తనపేరే పెడితే లోటుపాట్లు అనే పేరుతో రాస్తే అలవాటుగా మెచ్చేసుకొనే అవకాశం ఉంటుందని, వేరే పేరుతో రాసినా మెచ్చుకుంటేనే నిజమైన విలువ ఉందని, వేరే పేరుతో రాసినా మెచ్చుకుంటేనే నిఖార్సైన విలువ ఉందని, కూడా వీళ్లకుండా వేరేవాళ్ళే అంటూ పాఠకులు అనుమానించడానికి కూడా వీల్లేకుండా వేరేవాళ్ళే అనిపించేలా ఇంటిపేరుతో కలిపి ఎస్. పార్థసారథి అని కలం పేరు పెట్టుకున్నారు.

→ స్త్రీల గురించి, స్త్రీలు మాట్లాడుతున్నట్లుగా వ్రాసిన వ్యాసాలకు పురుషులు స్త్రీల పేర్లు పెట్టుకోవడం. ఉదాహరణకు ఇల్లాలి ముచ్చట్లు అంటూ స్త్రీలు మాటల్లోనే చమత్కారంగా విసుర్లు విసురుతూ సాగే కాలమ్ పురాణం సుబ్రహ్మణ్య శర్మ వ్రాసినా పురాణం సీత అనే కలం పేరుతోనే రచన చేశారు. ఈ రచనల్లో పలుమార్లు సుబ్రహ్మణ్య శర్మ భార్య ప్రస్తావిస్తున్నట్టే మా వారు ముప్పయ్యేళ్ళ క్రిందట ఢిల్లీలో రైల్వే ఉద్యోగం చేసేవారు అంటూ వ్రాశారు. ముళ్ళపూడి వెంకట రమణ పలు వ్యాసాలు సి.వి. విజయ లక్ష్మి, సి.వి.వి. లక్ష్మి వంటి మారుపేర్లను వాడి ఒక ఆలోచనాపరు రాలైన యువతి రాసినట్టుగా రాశారు.

→ భారత స్వాతంత్ర్య పూర్వం బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం ఏర్పరచిన నియమం ప్రకారం ప్రభుత్వ సేవకులు ఎవరూ సాంస్కృతిక కార్య కలాపాల్లో పాల్గొనరాదు. పాల్గొంటే ముందస్తుగా అనుమతి స్వీకరించి, ఒక వేళ సాంస్కృతిక కార్యక్రమాల వల్ల డబ్బు వస్తే అందులో మూడోవంతు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నియమాన్ని భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కూడా 1963 వరకూ మార్పులేక కొనసాగించింది. 1963 నాటికి ఈ నియమం లోని అసంబద్ధత అవగాహన చేసుకున్న ప్రభుత్వం మార్చింది. అంతవరకూ ప్రభుత్వోద్యోగాలు చేస్తున్న రచయితలు మారుపేర్లతో రచనలు చేయాల్సివచ్చింది. ఉదాహరణకు ప్రముఖ రచయిత, సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత 'భమిడిపాటి రామగోపాలం' 1951 లో ప్రభుత్వోద్యోగంలో చేరేవరకు తన పేరు మీదనే రచనలు చేశారు. ప్రభుత్వోద్యోగంలో చేరాక తన పేరును దాచిపెట్టి 'వాహిని' అనే మారుపేరుతో రచనలు చేశారు. చివరకు 1963 ఏప్రిల్ లో నియమాన్ని ప్రభుత్వం సవరించి, ఆంక్షలు తొలగించడంతో 'భరాగో' గా రచనలు చేయడం ప్రారంభించారు.

Scanned with CamScanner

## కలంపేర్లు - అసలు పేర్లు

ఆత్రేయ: కిళాంబి వేంకట నరసింహాచార్యులు

ఆరుద్ర:- భాగవతుల శివశంకర శాస్త్రి

ఓల్గా:- పోపూరి లలితకుమారి

అంపశయ్యనవీన్: డి. మల్లయ్య

బుచ్చిబాబు: శివరాజు వెంకటసుబ్బారావు

కరుణశ్రీ: జంధ్యాల పాపయ్యశాస్త్రి

దేవీప్రియ: ఖాజా హుస్సేన్

వద్దెరచండీదాస్: చెరుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

పురాణం సీత:- పురాణం సుబ్రహ్మణ్యశర్మ

శ్రీరమణ:- వంకమామిడి రాధాకృష్ణ

సౌదామిని: బసవరాజు రాజ్యలక్ష్మమ్మ

బీనాదేవి: బి. నరసింగరావు, బాలాత్రిపురసుందరమ్మ

Scanned with CamScanner

కాలికాకాంత, జాస్మిన్: రాచకొండ విశ్వనాథశాస్త్రి

వాచస్పతి:- యం. పద్మావతి

జరుక్‌శాస్త్రి: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి

అజంతా:- పెనుమర్తి విశ్వనాథ శాస్త్రి

భయంకర్:- యర్నాగుల సుధాకర రావు

రాధేయ: వి. యస్. సుబ్బన్న

సౌభాగ్య:- పి. విజయకుమార్

సుగమ్ బాబు: మహబూబ్ ఖాన్

సుధామ: అల్లంరాజు వెంకట్రావు

శిఖామణి: కర్రి వెంకటరావు

యామినీసరస్వతి: దోర్నిపాటి వెంకట సుబ్బారావు

తెలమర్ల కళానిధి: కొల్లప్ప

తులికాభూషణ్: బుద్ధవరపు చినకామరాజు

రాళ్ళబండి కవితాప్రసాదు: రాళ్ళబండి వేంకటేశ్వర ప్రసాదరావు

కవిశ్రీ: మైసూరు చంద్రశేఖరం

Scanned with CamScanner

చెరబండరాజు:- బద్దం భాస్కరరెడ్డి

శ్రీశ్రీ: శ్రీరంగం శ్రీనివాసరావు

సినారె: సింగిరెడ్డి నారాయణరెడ్డి

శిలాలోలిత: పి. లక్ష్మి

అఖిలాశ: జాని తక్కెడశిల

కుంచెశ్రీ: చింతా లక్ష్మీనారాయణ.

చేరా: చేకూరి రామారావు

పాప: పాలగుమ్మి పద్మరాజు

కాళోజీ: కాళోజీ నారాయణరావు

షాద్: కాళోజీ రామేశ్వరరావు

వేటూరి: వేటూరి సుందరరామమూర్తి

జంధ్యాల: సుబ్రహ్మణ్య శాస్త్రి

గొల్లపూడి: మారుతీరావు

సముద్రాల: రాఘవాచార్యులు

సిరివెన్నెల: చేంబోలు సీతారామ శాస్త్రి

Scanned with CamScanner

ఎల్లోరా: గొడవర్తి భాస్కరరావు

చిత్రకవి ఆత్రేయ: కిళాంబి రామానుజాచార్యులు

శ్రీవిరించి: ఎన్. సి. రామానుజాచారి

జాతశ్రీ :- జంగం ఛార్లెస్

జ్వాలిత : దెంచనాల విజయకుమారి

రాధశ్రీ : దిడుగు అనంత వెంకట రాధాకృష్ణప్రసాదు

కనక్ ప్రవాసి :- చామర్తి కనకయ్య

భరాగో : భమిడిపాటి రామగోపాలం

కొ. కు : కొడవటిగంటి కుటుంబరావు

కా.రా. : కాళీపట్నం రామారావు

గద్దర్ : గుమ్మడి విఠల్

నగ్నముని : మానేపల్లి హృషీకేశవరావు

Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL, JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2016-17

## STUDENT STUDY PROJECT

Title: "దాశరథి కృష్ణమాచార్య జీవితం - రచనలు"

Presented by:-

1. K. Suresh babu - 3024-14-114-571 - BA EPML III yr
2. Rami Reddy - 3024-14-114-556 - BA EPML - III yr

HEAD
Department of Telugu
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL, Mahabubnagar (Dist.)

Scanned with CamScanner

# :- కవి పరిచయం :-

## దాశరథి కృష్ణమాచార్య :-

**జననం :-** జూలై 22, 1925. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు

**మరణం :-** నవంబర్ 5, 1987

**ఇతర పేర్లు :-** దాశరథి

**ప్రసిద్ధి :-** కవి, రచయిత

**తండ్రి పేరు :-** దాశరథి వెంకటాచార్య

**జీవిత విశేషాలు :-** దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం మహబూబాబాద్ జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బియ్యే చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ, భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతి-రేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు.

**రచనా ప్రస్థానం :-** ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేశాడు. కథలు, నాటికలు సినిమా పాటలు, కవితలు రాశాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు.

Scanned with CamScanner

**రచనలు :-** అగ్నిధార, మహాంద్రోదయం, రుద్రవీణ, మార్పు నా తీర్పు, ఆలోచనాలోచనాలు, ధ్వజమెత్తిన ప్రజ, కవితాపుష్పకం, తిమిరంతో సమరం, యాత్రాస్మృతి, పునర్నవం, గాలిబ్ గీతాలు.

**అవార్డులు :-** (1) 1967 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి.
(2) 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి
(3) ఆంధ్ర విశ్వవిద్యాలయంలో "కళాప్రపూర్ణ"
(4) వెంకటేశ్వర విశ్వవిద్యాలయం "డి.లిట్"

**బిరుదులు :-** కవిసింహం, అభ్యుదయ కవితా చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి 1977 నుండి 1983 వరకు, ఆంధ్రా కవితా సారథి.

**ఆంధ్రమహాసభ** లో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఉండగా మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది, నిజాము ప్రభుత్వం. ఆయనతో పాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చిన బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావ ప్రేరిత రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు 1953లో తెలంగాణా రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నింపించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగస్టు 15 నుండి 1983 వరకు పనిచేశాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణా మీద ఆయన రచించిన పద్యాలు. ఇప్పటికి ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి.
1953 అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన సందర్భంగా:

ఆంధ్రరాష్ట్రము వచ్చె
మహాంధ్ర రాష్ట్ర మేలుకొలుపులో
పాలమీద చారడేలుచు నా తల్లి ఆనందం చిందుతోంది.

Scanned with CamScanner

## సినీ గీతాలు :- దాశరథి సినిమా రచనలు

1961లో ఇద్దరు మిత్రులు సినిమాలో పాటలు రాయడంతో ఆయన సినీరంగ ప్రవే-
శం చేసాడు.
ఇంచుమించుగా కొన్ని వందల పాటలను రచించి తెలుగు సినీ సాహిత్యానికి
సేవ చేశారు.

(1) ఇద్దరు మిత్రులు 1961: ఖుషీ ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ.
(2) వాగ్దానం 1961: నా కంటిపాపలో నిలిచిపోరా నీవెంట లోకాల గెలువనీరా.
(3) అమరశిల్పి జక్కన్న 1964: అందాలబొమ్మతో ఆటాడవా, పసందైన ఈ రేయి నీదోయి స్వామీ.
(4) డాక్టర్ చక్రవర్తి 1964: ఓ ఉంగరాల ముంగురుల రాజ నీ పొంగు చూసి మోసపోను రాజు.
(5) దాగుడు మూతలు 1964 గోరంక గూటికి చేరావు చిలకా: గోరింక కెందుకో కొండంత అలక
(6) మూగ మనసులు 1964 గోదారి గట్టుంది గట్టు మీద సెట్టుంది సెట్టుకొమ్మన పిట్టుంది.
(7) నాదీ ఆడజన్మే 1964 కన్నయ్యా నల్లని కన్నయ్యా నిను కనలేని కనులుండునా
(8) నేమింది చూడు 1965:
(9) ఆత్మగౌరవం 1966: ఒక పూలబాణం తగిలింది మదిలో తొలిప్రేమ దీపం వెలిగిందిలే నాలో
(10) నవరాత్రి 1966 నిన్నటిని నాడు పమఘరామితాడు ఖుషీ లేని నాడు మిఠాతెనా లేదు.
(11) శ్రీకృష్ణ తులాభారం 1966: ఓ చెలి కోపమా అంతలో తాపమా సఖీ నావలగితే సాతాళబాల.
(12) వసంతసేన 1967: కిలకిల నగవుల సవాలా ప్రియకాముని సాటిలేని సొగసుల గజగామిని
(13) పూలరంగడు 1967: నీవు రావు నిదుర రాదు నిలిచిపోయె ఈ రేయి.
(14) నిండు మనసులు 1967 నీవెవరో నేనెవరో నీలో నాలో నిజమెవరో
(15) బంగారు గాజులు 1968: విన్నవించుకోనా చిన్న కోరికా ఇన్నాళ్లు నా మదిలో ఉన్న కోరిక
(16) రాము 1968: రారా కృష్ణయ్యా రారా కృష్ణయ్యా దీనులను కాపాడ రారా కృష్ణయ్యా.
(17) బందిపోటు దొంగలు 1968: విరిసిన వెన్నెలవో పిలిచిన కోయిలవో తెలియని కోరికవో చెలి, చెలి నీవెవరో.
(18) భలే రంగడు 1969: నిన్న నాది కాదు నేడు నాది కాదు రేపు నాదిలే వ్యాపారమన్నా విన్నకైన గెలుపు నాదిలే
(19) చిట్టిచెల్లెలు 1970: మంగళగౌరీ మమ్మేలగన్న తల్లి మా మనవి దయతో వినవమ్మా
(20) అమాయకురాలు (1971): పాడెద నీ నామమే గోపాలా హృదయములోన పదిలముగా నా.

## ముఖ్యమైన కొన్ని దాశరథి రచనలు :-

తెలుగుజాతి చరిత్రకథగా ఉంటుంది కింది పద్యం:

ఎవరు కాకతి! ఎవరు రుద్రమ!
ఎవరు రాయలు! ఎవరు సింగన!
అందరూ నేనే! అన్నీ నేనే!
అలుగు నేనే! పులుగు నేనే!
వెలుగు నేనే! తెలుగు నేనే!

## ఆ చల్లని సముద్ర గర్భం :-

ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలు
ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో ॥ ఆ చల్లని ॥

భూగోళం పుట్టుక కోసం రాలిన సుర గోళాలెన్నో
ఈ మానవ రూపం కోసం జరిగిన పరిణామాలెన్నో
ఒక రాజును గెలిపించుటలో ఒరిగిన నర కంఠములెన్నో
కుల మతాల సుడిగుండాలకు బలియైన పవిత్రులెందరో ॥ ఆ చల్లని ॥
మానవ కళ్యాణం కోసం పణమొడ్డిన రక్తము ఎంతో
రణరక్కసి కరాళ నృత్యం రాల్చిన పసి ప్రాణాలెన్నో
కడుపు కోతతో అల్లాడిన కన్నులలో విషాదమెంతో
భూస్వాముల దౌర్జన్యాలకు, ధనవంతుల దుర్మార్గాలకు
దగ్ధమైన బతుకులు ఎన్నో // ఆ చల్లని //
అన్నార్తులు అనాథలుండని ఆ నవయుగము దూరం
కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడో
పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతో
గాయపడిన కవి గుండెలలో రాయబడని కావ్యాలెన్నో // ఆ చల్లని //

Scanned with CamScanner

## దాశరథి యొక్క ముఖ్య కొటేషన్లు :-

- నా తెలంగాణ కోటి రతనాల వీణ.

ఓ నిజాము పిశాచమా, కానరాడు
నిన్ను బోలిన రాజు మాకెన్నడేని.

- మా నిజాము రాజు జన్మజన్మల బూజు.

- నైజాము సర్కరోడా, నాజీలను మించినోడా...
గోలకొండ ఖిల్లా కింద నీ ఘోరి కడతాం కొడకా
నైజాము సర్కరోడా మానస: ఆధారం.

- నిన్ను గెలువాంతాక రైతన్న...
నిజాం కూలింది కూలన్న

- రజాకార్లు, ఈ రాజ్యం ప్రజావళికి యమకూపాలు,
మత దురహంకారానికి ఇవి నగ్న నిజరూపాలు

- ముసలి నక్కకు రాజరికంబు దక్కునా

- అబద్ధాలాడడమంత సులభం అవదు సుమా!

- శవం బతకడం ఎంత విచిత్రమో, మనం
మేలుకోవడమూ అంతే విచిత్రమే.

మూలాలు :- (1) భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు యోధులు, ఆంధ్రప్రదేశ్ ఫ్రీడం ఫైటర్స్ కల్చరల్ కమిటీ ప్రచురణ 2006 పేజీ 102

(2) దాశరథి సినిమా పాటలు, సంకలన కర్త : కె ప్రభాకర్, లావణ్య ఆర్ట్ క్రియేషన్స్, హైదరాబాద్ 2010.

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
# JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

Maharani Adilakshmi Devamma Govt. Arts & Science College • GADWAL •

2017-18

## STUDENT STUDY PROJECT

Title: "విద్వద్గద్వాల సంస్థానం"

Presented by:-

1. S. Abhilash - 3024-15-114555 - BA EPML III yr
2. Naresh - 3024-15-114549 - BA EPML III yr

HEAD
Department of Telugu
M.A.L.D. Govt. A... ...ence College
GADWAL, Mahabubnagar (Di...)

Scanned with CamScanner

**గద్వాల సంస్థానం**, తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ప్రాంతంలో నడిగడ్డగా పిలువబడే అంతర్వేదిలో 800 చ.కి.మీల మేర విస్తరించి ఉండేది. 14వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత ఈ గద్వాల సంస్థానాధీశులు బహుమనీ సామ్రాజ్యం సామంతులు అయ్యారు. వంశ చరిత్ర ప్రకారం గద్వాలను 1553 నుండి 1704 వరకు పెద్ద వీరారెడ్డి, పెద్దన్న భూపాలుడు, సర్గారెడ్డి, వీరారెడ్డి, కుమార వీరారెడ్డి పరిపాలించారు.



గద్వాల సంస్థానాధీశులు కట్టించిన మట్టి కోట

1650 ప్రాంతంలో ముష్టిపల్లి వీరారెడ్డి అయిజా, ధరూర్ మొదలైన మహళ్లకు నాడగౌడుగా ఉండేవాడు. వీరారెడ్డికి మగ సంతానం లేకపోవడం వలన తన ఏకైక కుమార్తెకు వివాహం చేసి అల్లుడు పెద్దారెడ్డిని ఇల్లరికం తెచ్చుకున్నాడు. వీరారెడ్డి తరువాత అల్లుడు పెద్దారెడ్డి నాడగౌడు అయ్యాడు. పెద్దారెడ్డికి ఇద్దరు కుమారులు. పెద్దవాడు ఆనందగిరి, చిన్నవాడు సోమగిరి (ఇతననే సోమానాద్రి, సోమన్నభూపాలుడుగా ప్రసిద్ధుడయ్యాడు). పెద్దారెడ్డి తరువాత అతని రెండవ కొడుకు సోమన్న.ఇతను 1704 నుండి నాడగౌడికం చేశాడు.ఇతను కృష్ణా నది తీరాన గద్వాల కోట నిర్మించి తుంగభద్రకు దక్షిణాన రాజ్యాన్ని బనగానపల్లె, ఆదోని, సిరివెళ్ల, నంద్యాల, సిద్ధాపురం, ఆత్మకూరు, అహోబిళం, కర్నూలు మొదలైన ప్రాంతాలకు విస్తరింపజేశాడు. ఈ సంస్థానం కింద 103 పెద్ద గ్రామాలు, 26 జాగీరులు ఉండేవి.



Scanned with CamScanner



నిజాం అలీ ఖాన్ అసఫ్ ఝా II యొక్క పరిపాలనా కాలంలో, దక్కనులోని కొన్ని ప్రాంతాలలో మరాఠుల ప్రాబల్యం పెరిగి 25 శాతం ఆదాయ పన్ను (చౌత్) వసూలు చేయడం ప్రారంభించారు. దీనిని దో-అమలీ (రెండు ప్రభుత్వాలు) అని కూడా అనేవారు. రాజా సీతారాం భూపాల్ 1840 లో మరణించాడు. ఆ తరువాత అతని దత్తపుత్రుడు రాజా సీతారాం భూపాల్ II సంస్థానంను పరిపాలించాడు. నిజాం VII ఇతనికి "మహారాజ" అనే పట్టంను ప్రధానం చేశాడు. 1924 లో మరణించే సమయానికి ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గద్వాల సంస్థానాధీశులు తమ స్వంత నాణేలను ముద్రించుకున్నారు. 1909 నాటికి కూడా ఈ నాణేలు రాయిచూరు ప్రాంతంలో చలామణీలో ఉండేవి. [1]

## ˅ నిడ్జూర్ యుద్ధం

## ˅ సాహితీపోషణ

Scanned with CamScanner

## నిడ్జూర్ యుద్ధం

ఢిల్లీ పీఠంపై బహద్దూర్షా బలహీన పాలనసాగుతున్న కాలంలో దక్షిణ సుబేదార్ నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాడు. అయితే హైదరాబాద్ సంస్థానంలో అంతర్భాగంగా ఉన్న గద్వాల సంస్థానాధీశుడు సోమనాద్రి మాత్రం బహద్దూర్ షా కు అనుయాయిగానే పాలన కొనసాగించాడు. ఇది సహించని నిజాం తన సేనాని అయిన దిలీప్ భానుడిని ఉసిగొల్పి గద్వాల సంస్థానంపై దండయాత్రకు పంపించాడట. దిలీప్ భానుడి సేన, సోమనాద్రి సేనలు కర్నూలు సమీపంలోని నిడ్జూర్ దగ్గర భీకరంగా తలపడ్డాయి. చివరికి ఈ యుద్ధంలో సోమనాద్రి వీరమరణం పొందగా, సోమన పెద్ద భార్య రాణి లింగమ్మ నిజాంతో సంధి కుదుర్చుకుని పాలన కొనసాగించింది.[2].

## సాహితీపోషణ

నిజాంరాష్ట్రంలోని సంస్థానాలలోకెల్లా గద్వాల సంస్థానంలో సాహితీపోషణ అధికంగా ఉండేది,[3] సంస్థానాధీశులు విద్యావేత్తలకు, కళాకారులను ఆదరించారు. సంస్థానంలో ప్రతి సంవత్సరం మాఘ, కార్తీక మాసాలలో సంగీత, సాహిత్య సభలు జరిగేవి. రాజాపెదసోమభూపాలుడు స్వయంగా కవి. అతను జయదేవుని గీతాగోవిందాన్ని తెలుగులోకి అనువదించాడు. 1761 నుండి 1794 వరకు పాలించిన చినసోమభూపాలుడు కవిపండితులను ఆదరించడమే కాకుండా, స్వయంగా రచనలుచేశాడు. ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలనే 8 మంది కవులు ఉండేవారు. ఇతని కాలాన్ని గద్వాల సంస్థానంలో 'సాహిత్య స్వర్ణయుగం ' గా చెబుతారు. ప్రముఖకవి సోమయాజులు, అలంకార శిరోభూషణం రచించిన

Scanned with CamScanner

ఆంధ్రదేశంలో తిరుపతి వేంకటకవులు తిరుగని ప్రదేశం లేదు. వారికున్న ప్రశస్తే వేరు. అలాంటి ప్రముఖ కవులకు కూడా గద్వాల సంస్థానపు రాజుల దర్శనం అంత సులభంగా దొరకలేదనటానికి ఓ ఉదాహరణ ఈ సంఘటన. ఒక రోజు తిరుపతి వెంకటకవులు గద్వాల సంస్థానానికి వచ్చారు. రాజ దర్శనం కాలేదు. ఒకటి, రెండు రోజులు గడిచిపోయింది. అయినా దర్శన భాగ్యం కాలేదు. పట్టువదలని కవులు పట్టణాన్ని వదలకుండా వండుక తిని ఎదురు చూశారు. అయినా రాజదర్శనం కాలేదు. ఇక విసుగొచ్చిన కవులు ఒక రోజు " చర్ల బ్రహ్మయ్య శాస్త్రి శబ్ద శాస్త్రం చెప్ప / వంట నేర్పించే గద్వాల రాజు " అని ఓ కాగితం మీద రాసి రాజా వారికి పంపించారట. దానితో జరిగిన తప్పిదాన్ని తెలుసుకున్న రాజా వారు వెంటనే కవులను రప్పించి, వారి పాండిత్య ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లు చేయించి, తదనంతరం ఘనంగా సత్కరించి, సంభావనలు అందజేశారట.

ఈ తిరుపతి వెంకటకవులే ఒకనాడు విజయనగర రాజుల దర్శనార్థం వెళ్ళినప్పుడు, అక్కడి దివాను కోదండరామారావు సాహిత్య సభకు కాకుండా. సన్మానానికి ఏర్పాటు చేయగా కోపమొచ్చిన తిరుపతి కవులు అతనిని ఉద్దేశించి...

అటు గద్వాలిటు చెన్నపట్టణము మధ్యంగల్గు దేశమ్మునన్

జటుల స్ఫూర్తి శతావధానములు మెచ్చం జేసియున్నట్టి మా

కిటు రాజీయక యున్న దర్శనము నింకెవ్వానికీ రాజొసం

గుట? చెప్పంగదవయ్య పాలితబుధా! కోదండరామాభిధా![4].

అంటూ చెప్పిన పద్యంలో.... సాహిత్యానికి గద్వాల ఒక గొప్ప స్థానమన్న విషయం ఋజువవుతుంది.

Scanned with CamScanner

## గద్వాల సంస్థానంను పాలించిన రాజులు

బుద్ధారెడ్డి గద్వాల సంస్థానానికి మూలపురుషుడు.[5] మొత్తం 11 రాజులు, 9 రాణులు ఈ సంస్థానాన్ని పాలించారు. వీరిలో ముఖ్యులు.



మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ

- రాజ శోభనాద్రి
- రాణి లింగమ్మ (1712 - 1723)
- రాణి అమ్మక్కమ్మ (1723 - 1724 )
- రాణి లింగమ్మ ( 1724 - 1738 )
- రాజా తిరుమలరావు
- రాణి మంగమ్మ ( 1742 - 1743)
- రాణి చొక్కమ్మ ( 1743 - 1747 )
- రాజా రామారావు
- రాజా చిన్నసోమభూపాలుడు
- రాజా చిన్నరామభూపాలుడు
- రాజా సీతారాం భూపాలుడు
- రాణి లింగమ్మ (1840 - 1841 )
- రాజా సోమభూపాలుడు
- రాణి వెంకటలక్ష్మమ్మ
- రాజారాంభూపాలుడు
- రాణి లక్ష్మీదేవమ్మ
- మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ ( 1924 - 1949 )[6]



Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL, JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2017-18

## STUDENT STUDY PROJECT

Title: "మహాకవి కాళోజీ"

Presented by:-

1. Parvathamma - 3024-15-114505 - BAEPML III yr
2. Vani - 3024-15-114506 - BAEPML III yr

HEAD
Department of Telugu
M.A.L.D, Govt. Arts & Scince College
GADWAL, Mahabubnagar (Dist.)

Scanned with CamScanner

## తెలుగు ప్రముఖ కవి

## కాళోజి నారాయణరావు

- ప్రజాకవి మరియు తెలంగాణ ఉద్యమకారుడు

**పరిచయం :**

రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజి. (సెప్టెంబర్ 9. 1914 - నవంబర్ 13. 2002) "కాళోజి నారాయణ రావు లేదా కాళోజి లేదా కాళన్న" గా సుపరిచితుడు. అతను తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం లోను ప్రత్యక్షంగా పాల్గొంటుండేవాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసిన ప్రజాకవి. పౌరహక్కుల కోసం పోరాడిన ప్రజల మనిషి ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి, కాళోజి. పుట్టుక, చావు రెండూ బతుకంతా తెలంగాణ కిచ్చిన మహానీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు. తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992 లో భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మ దినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరిపి గౌరవించింది. వరంగల్ లో ఆరోగ్య వైద్య విద్యాలయానికి అతని పేరు పెట్టబడింది.

తెలంగాణ తొలి పొద్దు కాళోజి. అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి - అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు.

Scanned with CamScanner

# జీవిత విశేషాలు

అతను 1914, సెప్టెంబర్ 9 న (కర్ణాటక) రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్ళి గ్రామంలో జన్మించారు. అతని తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజి రంగారావు మహారాష్ట్రీయుడు.

కాళోజి తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచారు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో కాళోజి దిట్ట. "నా గొడవ" పేరిట సమకాలీన సామాజిక సమస్యల పై నిర్మొహమాటంగా నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకుల పై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించారు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతని గొంతుల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుండి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజి కుటుంబం మడికొండలో స్థిరపడింది.

ప్రాథమిక విద్యానంతరం హైదరాబాద్ పాతబస్తీలోని చాదర్‌ఘాట్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజి, ఆ తరువాత సిటీ కాలేజి లోనూ, హనుమకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాలలోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశారు. 1939 లో హైదరాబాద్‌లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1930 నుంచే కాళోజి గ్రంథాలయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజి ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయస్సులో జైలు శిక్ష అనుభవించారు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌తో కాళోజి అనుబంధం విడదీయరానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది.

Scanned with CamScanner

## వ్యక్తిగత జీవితం

కాళోజి జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవడంతో అన్న అయినా మరియు తమ్ముడు కాళోజీని పెంచి పెద్దచేశాడు. కాళోజి రామేశ్వరరావు అతని అన్న ఉర్దూ కవి. తమ్ముడి కన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజి రామేశ్వరరావు "షాద్" పేరుతో ఉర్దూ కవిత్వం రాశాడు. తమ్ముడి మొదట ఉద్యమకతనం వల్ల అతని ప్రతిభ వెనకబడిపోయినా వాళ్ళిద్దరూ అన్యోన్యంగా బతికారు. న్యాయ శాస్త్రం చదివినా కాళోజి ఏనాడూ రూపాయి సంపాదించక పోయినా అతని ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒక విధంగా తండ్రి తర్వాత తండ్రిలా సాకుతూ వచ్చాడు. 1996 లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, "నేను నా ఆరవ ఏట మా అన్న భుజాల మీదికెక్కిన అతను మరణించేదాకా దిగలేదు. నేను అతని భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ళ వరకూ అతను నన్ను దించకుండా ఉండడం గొప్ప అన్నాడు.

## రాజకీయ జీవితం

అతను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా 1958 నుండి 1960 వరకు పనిచేశారు. రెండేళ్ళ ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. అతను "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు. అతను తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగాను, 1957 - 61 కాలంలో గ్లోసరి కమిటీ సభ్యునిగాను ఉన్నారు. 1977 లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా, నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేసాడు కాని ఓడిపోయాడు.

Scanned with CamScanner

## పురస్కారాలు - సన్మానాలు

* 1992 : పద్మవిభూషణ్ - భారత రెండవ అత్యున్నత పురస్కారం.
* 1972 : తామ్రపత్ర పురస్కారం.
* 1968 : "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనువాద పురస్కారం.

* బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం.
* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 1981 లో సత్కారం.
* "ప్రజాకవి" బిరుదు.
* ఆంధ్రప్రదేశ్ లో అనేక సాహిత్య సంస్థలచే సన్మానాలు.
* రామినేని ఫౌండేషన్ అవార్డు
* గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు
* కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు 1992 లో డాక్టరేట్ ప్రదానం చేశారు.
* 1996 లో సహృదయ సాహిత్య సంస్థ గురజాడ అవార్డు
* 1996 లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం.

## రచనలు

అతను మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు.

① అణా కథలు

② నా భారతదేశ యాత్ర

Scanned with CamScanner

(4) కాళోజి కథలు

(5) నా గొడవ

(6) జీవన గీత

(7) తుది విజయం మనది

(8) తెలంగాణ ఉద్యమ కవితలు

(9) ఇదీ నా గొడవ.

(10) బాపూ! బాపూ!! బాపూ!!!

(11) 1943 లోనే అతను కథల్ని "కాళోజి కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాద్‌లో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణాగ్రంథమాల సంస్థ తన పద్యాలుగా ప్రచురణగా ప్రచురించి చెందినది.

## ముగింపు

⇒ ఉత్తేజాలు : ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలవాళ్లకి తెలుస్తదా అని ఇంకొకర్ని మనను నుకునుడు, మనసు మనం తక్కువ చేసుకున్నట్లే, ఈ బానిస భావన పోవాలె. నేనన్ని సార్లు చెప్పిన. భాష రెండేవి పలుకుల బడుల భాష. పలుకు బడుల భాషగావాలె - కాళోజి.

* తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు - సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటు - సకిలించు ఆంధ్రుడా! చావవేటికిరా - కాళోజి.

* కాళోజి నిఖిలాంధ్ర కవి. అందులో ఎట్టి సందేహం లేదు. అతనకు తెలంగాణా అంటూ నాదంగా అడ్డు పలికేవారు.



Scanned with CamScanner

అతను తన ఖండకావ్య సంపుటానికి "నా గొడవ" అని పేరు పెట్టాడు. అదే కవి ప్రతిభ. అదే కవి చెప్పదలచినది. ఇది కవి గొడవగానే అర్థమవుతుంది. ఇది సకల జగత్తు ప్రజలందరి గొడవ - శ్రీ శ్రీ

* ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక - కాళోజి

* పుట్టుక నీది - చావు నీది - బతుకంతా దేశానిది ..........

జయప్రకాశ్ నారాయణ మరణించినప్పుడు కాళోజీ నారాయణ రావు.

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
# JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

Maharani Adilakshmi Devamma Govt. Arts & Science College
GADWAL

2017-18

## STUDENT STUDY PROJECT

Title: "గద్వాల జిల్లా పుణ్యక్షేత్రాలు"


Presented by:-

1. B. Venkatesh - 3024-15-114518 - BA EPML III yr
2. H. Sridhar - 3024-15-114531 - BAEPML III yr


HEAD
Department of Telugu
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL, Mahabu... (Dist.)

Scanned with CamScanner

## గద్వాల పుణ్యక్షేత్రాల పరిచయాలు

విద్వద్గద్వాల గా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్న జోగులాంబ గద్వాల జిల్లా వెనకబడ్డ జిల్లా కాదు. కవుల జిల్లా, చారిత్రక కోటలకూ, దేవాలయాలకు నిలయాలైన జిల్లా. సుందర ప్రకృతి దృశ్యాలకు ఆలవాలమైన జిల్లా ఎందరో మహామహులకు జన్మనిచ్చిన నేల.

### అలంపూరం జోగులాంబ దేవస్థానం :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి దాదాపుగా 60 కి.మీ దూరంలో "కృష్ణాతుంగభద్ర సంగమ" ప్రాంతంలో శ్రీశైల పశ్చిమ ద్వారంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం. అత్యంత ప్రాచీనమైనది. క్రీ.శ. 6వ శతాబ్దంలో బాదామి-చాళుక్యులచే ఈ ఆలయం నిర్మించబడింది. 7వ శతాబ్దం కాలంలో జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు వారు ఇక్కడ శ్రీచక్రాన్ని ప్రతిష్ఠ చేశారని ప్రతీతి. స్థల పురాణం ప్రకారం శివుని మొదటి భార్య "సతీదేవి" తండ్రి "దక్షుడు." తను చేసిన యజ్ఞానికి శివున్ని పిలవలేదు. తన తండ్రి తలపెట్టిన సతీదేవి ఆ యజ్ఞవాటికలో అవమానించబడి, ప్రాణ త్యాగం చేస్తుంది ఇది మహాశివుడు సతీదేవి మృతదేహాన్ని తన భుజాన ప్రళయకాల రుద్రునిలా తాండవం చేస్తుండగా శ్రీమహా విష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి

దేహాన్ని ఖండిస్తాడు. అలా ఖండించిన దేహ భాగాలు పడ్డచోటు ప్రదేశాల్లో పడి నేడు అవి శక్తిపీఠాలుగా విరాజిల్లుతున్నాయి. అలా సతీదేవి ఊర్ధ్వదంతం పడిన-చోటుగా జోగులాంబ క్షేత్రం వెలసింది. ఇక్కడ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠంగా, జోగులాంబ అమ్మవారు ఉగ్ర స్వరూపిణిగా దర్శనమిస్తుంది. అమ్మవారిని పెద్దపెద్దలు, అలంపూర్ క్షేత్రమంత, స్వర్గ ఫలం అని చెప్తారు.

## బీచుపల్లి [శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం]

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి దాదాపు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారికి సమీపంలోనే, పవిత్ర కృష్ణానది తీరాన వెలసిన క్షేత్రం బీచుపల్లి. అత్యంత పురాతన చారిత్రక నేపథ్యం గల పుణ్యస్థలం ఇది. క్రీస్తు 902లో బీచుపల్లి దొరయు అనే రాజు విశ్వనాథ ఠాకూర్ అనే వ్యక్తికి ఈ ప్రాంతాన్ని దానం ఇచ్చినట్లుగా ఇక్కడి శిలా శాసనాల ద్వారా తెలుస్తుంది.

ఆలయానికి సమీపంలో కృష్ణానది దక్షిణభాగంలో నిజాం కోట చూపరులను ఆకట్టుకుంటున్నది. చిన్న నిజాం నవాబులు కాలంలో నిర్మించారు. ఈ క్షేత్రంలో ఆంజనేయస్వామి గుడి, మసీదు, బావిని చూడవచ్చు. ఈ క్షేత్రంలోనే ఇంకా రామాలయం, జ్ఞాన సరస్వతీ ఆలయం, హనుమద్గిరి, శివాలయాలు ప్రసిద్ధి చెందాయి.

Scanned with CamScanner

# వేణుగోపాలపురం [శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం]

పూర్వము గద్వాల ప్రాంతంలో దాదు గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబం ఉండేది. ఆ కుటుంబం గద్వాల సంస్థానం రాజా వారి ఆస్థాన పురోహితులుగా ఉండేవారు. అందులో ప్రథముడు వేదాల పండితులైన వారి కుమారులు వేదాలు వేదాంగాలు చదువువారు. దురదృష్టవశాత్తు వారి తండ్రిగారు సుమారు వీరికి ఇరవై రెండు సంవత్సరాల వయస్సులో అనగా 1726-28 మధ్య కాలధర్మం చెందారు.

స్వామి ఆజ్ఞ ప్రకారం వేణుగోపాలపురం గ్రామం చేరుకొని ఇక్కడ జీవనం సాగించడం మొదలుపెట్టాడు. అయితే ఇక్కడ అంతకుముందు [illegible] [illegible] [illegible] గారి ధాన్యాగారాలు స్థలానికి [illegible]. [illegible], [illegible] [illegible] ఉండేవి. ఒకవేళ [illegible] [illegible] వేసుకున్న విగ్రహమును 1942-44 సంవత్సరాల మధ్య [illegible] [illegible] [illegible] [illegible] వేణుగోపాలపుర గ్రామంలో ఆలయం నిర్మించి ప్రతిష్ఠించారు. ఇక్కడ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నృసింహమూర్తిని 16 చేతుల్లో 16 ఆయుధాలతో ప్రతిష్ఠించారు. ఇప్పటికీ వేణుగోపాలపురం గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దర్శనార్థం రాయలసీమ మరియు కర్ణాటక ప్రాంతాల నుంచి చాలా సంప్రదాయ కుటుంబాలు వచ్చి పోవడం విశేషం.

## శ్లోక సారాంశము :-

ధర్మిష్ఠ భవతు సద్గరిష్ఠం

మర్గనా స్థాపకు మార్గనాం

యాచితే యాచితే రాజన

స్వాదంతి పదాయ:

స్వామి వారు చెప్పినట్లు రాజా వారి స్వప్నం అలాగే జరుగగా ఉద్యానం కట్టినది జల ప్రవాహం వచ్చి 6 నెలల పాటు కేవలం 2 KM మేర ప్రవహించగా నిజాం ప్రాంతం కూడా కష్ట నష్టాల పాలు కాకుండా కేవలం ఉద్యానం మాత్రమే మునిగిపోయెను. ఉదయం రాజావారు సేవకులతో సమాచారం తెలుసుకొని సంతోషించి స్వామి వారికి తన మనసులో కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

## మల్లకల్లు [మొదలుకల్లు - లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం]

పెద్ద తిరుపతిగా, రెండవ తిరుపతిగా, కుప్పెమళ్ళ క్షేత్రంగా పిలవబడుతున్న క్షేత్రం ఒకటే క్షేత్రం. జోగులాంబ గద్వాల జిల్లాకు 15 KM దూరంలో ఉన్నది. బ్రహ్మాండ పురాణంలో తెలిపిన విధంగా శేషాచలం, గరుడాచలం వెంకటాచలమనే మూడు మహా పుణ్యక్షేత్రాలు. శేషాచలంలో తిరుపతి వెంకన్న గరుడాచలంలో బ్రహ్మాల వరదుడా స్వామి. లక్ష్మీ వెంకటేశ్వరుడిగా మల్లకల

ప్రసిద్ధి పొందిన ద్వాపర యుగాంతంలో కలియుగ ఆరంభంలో శిలయులో
వెలయుటచే మండప ఇక్కడి శిల్ప వైభవం మహాభారత కథలున్నవి
ఈ క్షేత్రానికి ఆదిశిల అనే పేరు వచ్చిందని చెప్తారు.

ప్రతి సంవత్సరం మార్గశిర్ష పంచమి నాడు బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. మార్గశిర పౌర్ణమి రోజు రాత్రి శుభముహూర్తంగా రథోత్సవం జరుగుతుంది. కన్నుల పండుగగా జరిగే జాతరలో భక్తులు లక్షలాదిగా వచ్చి దాసంగాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఈ క్షేత్రంలో ఆలయ గోపురానికి మించి ఎత్తైన నిర్మాణం జరగకపోవడం మరో ముఖ్య విశేషంగా చెప్పుకోవచ్చు.

## పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

జోగులాంబ గద్వాల జిల్లాలోని కెలూర్ తిమ్మనదొడ్డి మండల కేంద్రానికి 25 km దూరంలో గద్వాల పట్టణానికి 35 km దూరంలో పాగుంట అనే గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఒక కొండపై వెలసిన ఉన్నారు పూర్వం ఈ గ్రామానికి పాండురంగని కుంట అని పేరు ఉండేది కాలక్రమేణా పాగుంటగా మారిందని చెప్తోంది

Scanned with CamScanner

స్వామి వారి కళ్యాణం, రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతాయి భక్తులు జోగులాంబ గద్వాల జిల్లా నుంచే కాక రాయచూరు పరిసర ప్రాంతాల నుంచి కూడా తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు

## గద్వాల [శ్రీ స్వయం భూ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం]

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం. కృష్ణా తుంగభద్రల నడుమ పుణ్యస్థలం. ఈ ప్రాంతాన్ని నడిగడ్డ అని పూర్వులు పిలువగా మహాకవులు దీని విద్వత్ అని పిలిచారు.

ప్రధానంగా గద్దెగాలిన చోటు గద్వాలగా కొందరు గద, వాలము ఆయుధాలుగా ధరించి సోమనాద్రి భూపాలుడు పరిపాలన చేశాడని అందువల్ల ఈ ప్రాంతానికి గద్వాల అనే పేరు వచ్చిందని మరికొందరి అభిప్రాయం. గద్వాల కోటను కట్టించింది సోమనాద్రి భూపాలుడే. గద్వాల కోటలోని చెన్నకేశవస్వామి ఆలయాన్ని నిర్మించిన రాజు ప్రతి సం॥ కార్తీక మాసం పౌర్ణమికి కరి పాదములను తెప్పించి పల్లకీలో వచ్చు వారికి తల్లిని బిడ్డలు పంచి వారిని వచ్చి పోయిన రాజు రాళ్ళ. బిడ్డల మీద పల్లకీలో పూజించి కుంకుమతో కలిపి, స్నానానంతరం శ్రీచక్రంతో బిడ్డగా ఇంటికి వెళ్లాడు.

ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులు వచ్చిపోతుంటారు హనుమంతునికి బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడ ఉమామహేశ్వర ఆలయం లో బాలం పెరుగుతుంది ఆలయం కూడా ప్రసిద్ధి పొందింది.

## చింతరేవుల (శ్రీ ఆంజనేయ స్వామి దివ్య స్థానం)

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయం ఒకటి. గద్వాల పట్టణానికి పశ్చిమాన సుమారు 12 KM దూరంలో కృష్ణానది తీరంలో జూరాల ప్రాజెక్టు సమీపంలో వెలసిన ప్రాచీన ఆలయం ఇది. శ్రీ వ్యాసరాయలు ప్రతిష్ఠించారు. 500 సం॥ పూర్వం చంద్రశేఖరాచార్యులు అనే వ్యాసరాయలు ఈ స్వామిని ప్రతిష్ఠించడంవల్ల ప్రతీక స్వామి ఉగ్రరూపం కారణంగా పూజలు నిర్వహించిన పూజారులు అకాల మరణం చెందేవారట అని ఇది తెలిసిన వ్యాసరాయలు నిలిపిన యంత్రం కోపం తగ్గించారు నాటి నుండి పూజారుల మరణాలు ఆగాయని అంటారు. ఈ ఆలయంలో ప్రతి సం॥ మాఘ శుద్ధ తదియ మొదలుకొని సప్తమి వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి.

ఈ ఆలయానికి సమీపంలోని కృష్ణానది పరవళ్ళు, జూరాల ప్రాజెక్టు చూడవచ్చు.

## సద్దలోని పల్లి - (శ్రీ కృష్ణ ఆలయం)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సుమారు 13 km దూరంలో సద్దలోని పల్లి గ్రామం ఉన్నది. ఇక్కడ వెలసిన కృష్ణ మందిరం ఎంతో ప్రసిద్ధి పొందింది. ఇక్కడ శ్రీకృష్ణుడు కృష్ణస్వామిగా పిలవబడుతూ భక్తుల కోరికలు తీరుస్తున్నాడు. ఈ ప్రాంత వాసులకు ఇలవేల్పుగా కొలువుదీరి ఉన్నాడు. గద్వాల నుండి ప్రధాన రహదారిలోని మల్దకల్‌కు 3 KM దూరంలో ఉన్న ఈ గ్రామంలో స్వయంభువుగా వెలసిన కృష్ణస్వామికి ఉన్న చరిత్రను పరిశీలించగా, పూర్వం ఈ ప్రాంతం అంతా కూడా అటవీ ప్రాంతం పొదలతో నిండి ఉండేది. ఈ ప్రాంతంలో ఒక జాగీర్దారుకు పశువుల మంద చాలా పెద్దగా ఉండేది. మంగళవారాల్లో మెండుగా వివిధ జిల్లాల ప్రజలు హాజరు అవుతారు. ఈ ఆలయంలో ప్రతి శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తులు కొంగుబంగారమైన దేవుడు ప్రజలు పుణ్యఫలంగా స్వయంభువుగా వెలసిన కృష్ణ స్వామిని మనసారా కొలుస్తుంటారు.

# రాజోలి (శ్రీ వైకుంఠ నారాయణస్వామి దేవాలయం)

జోగులాంబ గద్వాల జిల్లాలో రాజోలి పట్టణము ప్రాచీనకాలం నుండి మహాక్షేత్రంగా, పుణ్య క్షేత్రంగా గొప్ప చరిత్ర కలిగిన సంస్థానంగా పేరు ప్రఖ్యాతులు పొందినది. ఈ ఆలయాన్ని 17వ శతాబ్దంలో కళ్యాణి చాళుక్య ప్రభువైన త్రిభువన మల్ల సోమేశ్వరుడు. ఈ ఆలయం నిర్మించాడని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ సంస్థానాన్ని మొదట కళ్యాణి చాళుక్యులు, కాకతీయ సామంత ప్రభువులు ఆ తరువాత గోల్కొండ నవాబులు మరియు సామంతరాజులు జనరంజకంగా పరిపాలన చేశారు.

నేడు ఉత్సవమూర్తులు మాత్రమే నిత్యకృత్యం పూజింపబడుచున్నాయి. శ్రీ భూ నీల సమేత వైకుంఠ నారాయణుడు కరుణాకరుండై పూజలు గొనుచున్నాడు. ఆలయ స్తంభాలను చెక్కిన శిల్పకళా సౌందర్యంతో చమత్కారంలో చెక్కిన శిల్ప కీర్తి బురుజులు ఈ దేవతను కీర్తి వైభవము అని వ్యవహరించినప్పటికీ ఇప్పటికీ ఈ దేవతకు పూజలు జరుగుచున్నవి.

యెదుట ఒక ప్రాంగణము కలందు (Portico). అటుపై ఒక వసారా ప్రవేశ మంటపము ఉంది. దీనిలో నడుచుచు ప్రదక్షిణము చేయవచ్చును.పిమ్మట అంతరాళమంటపము, అటుపై గర్భాలయము ఉన్నాయి.ఈ గుడిలో ఒక వేదికపై లింగము ప్రతిష్ఠింపబడింది. ఈవేదికకు నాలుగు వైపులను రాతిస్తంభములు ఉన్నాయి. వేదిక చుట్టూన్న ప్రదేశము రెండవ ప్రదక్షిణ మార్గముగా ఉంది.ఈ ఆలయములో తాండవనృత్యము చేయు శివుని విగ్రహ శిల్పము, ప్రణయగోష్ఠిలో నున్న గంధర్వ దంపతుల బొమ్మలు ఉన్నాయి.

- **కుమార బ్రహ్మాలయం** ఆలయము ఒక రాతిచపటాపై ప్రాఙ్ముఖముగా నిర్మింపబడింది.ఇందు ముఖమంటప్రవేశమంటపములును, వానివెనుక గర్భాలయములు ఉన్నాయి. ఇచటి స్తంభములపై చెక్కడపుపని ఎల్లోరా అజంతా శిల్పములను స్మృతికి తెచ్చును.

- **అర్క బ్రహ్మాలయం** ఈ ఆలయము కుమారబ్రహ్మ గుడివలెనే నిర్మించబడింది.ఇందులో భాగమున ప్రదక్షిణకుపయోగించు చుట్టువసారా ఒక విశేషము.గోడలి వెలుపలిభాగమున చక్కని నగిషీ పని కల స్తంభములతో నిర్మింపబడిన గూళ్ళు కలవు వీనినడుమ హిందూదేవతల విగ్రహములున్నవి.

- **మసీదు దేవాలయం** ఇది పూర్వమొక శివాలయముగా నుండెడిది. ఇందు ముఖమంటపమును, ప్రవేశమంటపమును, దీనిచుట్టును ప్రదక్షిణార్థ ముపయోగించెడి వసారాయును, వానివెనుక గర్భాలయము ఉండెడివి. గర్భాలయములలో వేదిక ఉండెడి స్థలమున ఒక అడ్డగోడ పెట్టబడినవి. దీని కెదురుగనే నేడు మహమ్మదీయులు నమాజ్ చేస్తున్నారు. ఈకట్టడపు గోడవెలుప భాగమున నాల్గు శాసనములు చెక్కబడినవి.

Scanned with CamScanner

[illegible] కెల్లా ఇది ముఖ్యమైనది.ఇందు నిత్యపూజాదికములు జరుగును.తూర్పుముఖముగా నున్న ఈఆలయములో చిన్న నంది మంటపమును, దానివెనకల విశాలమగు ముఖమంటపము, అటుపై అంతకంటే పెద్దదైన ప్రవేశ మంటపము, అటుపై అంతరాళ మంటపము దానిని చేరి గర్భాలయము ఉన్నాయి.గర్భాలయము చుట్టూనున్న వసార ప్రదక్షిణముకు ఉపయోగించెదరు. ఈగుడిలో భాగమున సప్తర్షులు యొక్క విగ్రహములు, ఇతర శైవదేవతల విగ్రహములున్నవి. ఈఆలయము చుట్టును చిన్నచిన్న గుడులు ఉన్నాయి. ఈ ఆలయములోని లింగము వింతగా నుండును. వేదికపై నున్న శిలాలింగము మధ్యనొక బిలము ఉంది. దానిలో మరియొక లింగము ఉంది. పైకవచమును తీసి సవిమర్శనముగా చూచినగాని ఈఅంతర్లింగము కనబడదు.ఈ ఆలయపు ఆవరణలో నున్న విగ్రహములలోకెల్లా ఒక విగ్రహము వింతగా నున్నది. ఒక నల్లరాతిపైన నగ్నమై, రెండు మోకాళ్ళను దొడలకు తగులునట్లు మడచుకొని కూర్చొని ఉన్న స్త్రీ మూర్తి చెక్కబడి ఉంది. ఇది భూదేవి విగ్రహమట.

- పాపనాశనం అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి. ఆలయం తోటను ఆనుకుని ఉన్న ప్రదేశంలో ఇటీవల త్రవ్వకాలు జరపగా, శాతవాహనుల కాలం నాటి నాణాలు, పూసలు, శంఖాలు, పాత ఇటుకలు, మట్టి పాత్రలు

Scanned with CamScanner

హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయులు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి కొన్ని దానాలు చేసినట్టు కూడా చారిత్రక కథనం. గతంలో ఇక్కడ ప్రసిద్ధమైన విద్యాపీఠం ఉండేదనీ, మహావిద్వాంసులు ఎంతో మంది ఉండేవారని కూడా చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి.

- **ఆలంపూర్ పురావస్తు ప్రదర్శనశాల** ఆలంపూర్ జోగుళాంబ దేవాలయ సమీపంలో పురావస్తు ప్రదర్శనశాల ఉంది. దీనిని 1952లో ఏర్పాటుచేశారు. ఇందులో క్రీ.శ.6 వ శతాబ్దము నుంచి క్రీ.శ.12వ శతాబ్దము వరకు కాలానికి సంబంధించిన పురాతన, చారిత్రక శిల్పాలు భద్రపర్చబడ్డాయి. ఉదయం గం.10.30 నుంచి సాయంత్రం గం.5.00 వరకు దీనిని సందర్శకులకై తెరిచి ఉంచుతారు. దేవాలయానికి వచ్చే యాత్రికులు దీనిని కూడా సందర్శిస్తారు.

- రక్షణ గోడ అలంపూర్ పట్టణానికి చుట్టూ అన్ని వైపులా రక్షణ గోడ ఉంది. నిజానికి శ్రీశైలం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలలో అలంపూర్ కూడా ఒకటి. కాని ముంపుకు గురై పట్టణాన్ని వేరేచోట నిర్మిస్తే, పట్టణంలోని ఆలయాలు పాడై, పునర్నిర్మాణ అసాధ్యమై, వాటి ప్రాభవాన్ని కోల్పోతాయని భావించి, అది ఊరికి అరిష్టంగా తలచి, అప్పటి ఆలయ ధర్మకర్త, ప్రముఖ కవి, చారిత్రక పరిశోధకులు గడియారం రామకృష్ణ శర్మ గారు ఊరి పెద్దలను ఒప్పించి, గ్రామ పున నిర్మాణానికి దక్కే నష్టపరిహారపు సొమ్మును వినియోగించి పట్టణం చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటుచేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించి, నిర్మించారు. ఈ రక్షణ వలయం ఊరి చుట్టూ ఉన్నప్పటికి పశ్చిమం వైపు ఎత్తు తక్కువగానూ, తూర్పు వైపు నది ఉండటం వలన అత్యంత ఎతులోనూ ఉండి. కోటగోడను తలపిసుంది. వరా కాలంలో నది

Scanned with CamScanner

ఆలయం ఊరు చుట్టూ ఉన్నప్పటికీ పశ్చిమం వైపు ఎత్తు తక్కువగానూ, తూర్పు వైపు నది ఉండటం వలన అత్యంత ఎత్తులోనూ ఉండి, కోటగోడను తలపిస్తుంది, వర్షా కాలంలో నది జోరుగా ప్రవహించినా ఈ నిర్మాణం వలన నీరు పట్టణంలోకి రాదు. పట్టణంలోని మురికి నీరంతా ఊరి మధ్యలోని జోగులాంబ వాగులోకి చేరుతుంది. ఈ నీరు తుంగభద్ర వైపు వెలుతుంది. అయితే రక్షణ గోడ అడ్డు ఉండటం వలన నీటిని మోటారులతో ఎత్తి నదిలోకి చేరుస్తుంటారు.




పురావస్తు ప్రదర్శనశాల, అలంపూర్

Scanned with CamScanner

# అలంపూర్ ఆలయాల చిత్రాలు

## అలంపూర్ పట్టణానికి సంబంధించిన చిత్రమాలిక



Alampur 04.JPG

చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు



Alampur 05.JPG

చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు



Scanned with CamScanner

చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు



Alampur India (8).JPG

చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు



Alampur India (6).JPG

చాళుక్యుల కాలంనాటి దేవాలయాలు



Alampur medical camp.jpg

పుష్కరాలలో మెడికల్ క్యాంప్

Scanned with CamScanner

Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL, JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2019-20

## STUDENT STUDY PROJECT

Title: "బతుకమ్మ పండుగ"


Presented by:-

1. B. NAGARJARJU-17033024114-506-BAEPML III yr
2. D. Venkatesh-170330241145I7-BAEPML III yr


PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Scanned with CamScanner

**బతుకమ్మ పండుగను** తెలంగాణా రాష్ట్రములో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ **బతుకమ్మ** (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.[1][2] తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.[3]

**బతుకమ్మ**



Scanned with CamScanner

Scanned with CamScanner

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి **బతుకమ్మ పండుగ**, మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక.

రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు అనే పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా

Scanned with CamScanner

Scanned with CamScanner

బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే.

ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు (షీత్ఫాలా పండ్లు అంటారు) కూడా ఈ సమయంలో ఒక పెద్ద ఆకర్షణ. సీతాఫలాన్ని పేదవాని ఆపిల్ అంటారనేది తెలిసినదే. అలాగే జొన్న పంట కోతకు సిద్ధంగా తలలూపుతూ ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు

తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.[3]

Scanned with CamScanner

Scanned with CamScanner

బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు
పాడుతూ ఆడుతున్న మహిళలు



బతుకమ్మ సంబరాలు



చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న
దృశ్యం



Scanned with CamScanner

Scanned with CamScanner

## తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు

9 రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరిరోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.

1. **ఎంగిలి పూల బతుకమ్మ**: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.
2. **అటుకుల బతుకమ్మ** : ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.
3. **ముద్దపప్పు బతుకమ్మ** : ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.
4. **నానే బియ్యం బతుకమ్మ** : నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.
5. **అట్ల బతుకమ్మ** : అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు.
6. **అలిగిన బతుకమ్మ** : ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.
7. **వేపకాయల బతుకమ్మ** : బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.
8. **వెన్నముద్దల బతుకమ్మ** : నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

Scanned with CamScanner

Scanned with CamScanner

దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు.

పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు[5].

అయితే చివరి రోజు బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిళ్ళపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి.

ఈ పూలను జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (తాంబలం) లో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగెడు ఆకులు, పూలు పళ్లెంలో లేదా తాంబోలంలో పేర్చుతారు, ఆపై తంగేడు పూల కట్టలు పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుక పూలను రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరి

Scanned with CamScanner

Scanned with CamScanner

దైవస్థానంలో అమర్చి కొవ్వొత్తులతో, అగరొత్తులతో అలంకరించి పూజిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతకమ్మలతో ఒక చోట చేరి వాటిని మధ్యలో పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడవారు పాడుతారు. ఆడవారు వారికి ఉన్న అన్ని రకాల ఆభరణాలను దరించి కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. అపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు.

ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, సత్తుపిండి (మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి, వాటిని పిండి చేసి, వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు చేస్తారు) లను ఇచ్చి పుచ్చుకొని తింటారు.

చివరి రోజు సాయంత్రం, ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలపి రంగరిస్తూ మానవ హారం ఏర్పరిచి పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతూ పాడుతారు. ఈ జానపద గీతాలు చుట్టు పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి.

చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు గానీ, తటాకంవైపు గానీ ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపు అందంగా అలంకిరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, వైభావయానంగా ఉంటుంది. ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ,

Scanned with CamScanner

Scanned with CamScanner

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యులు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యులు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ(ప్రస్తుత కరీంనగర్ జిల్లా)లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాస్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో ప్రతిష్టించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ

Scanned with CamScanner

Scanned with CamScanner

వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బృహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ(పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తూ మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు తెలంగాణవాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.

బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పారలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.

Scanned with CamScanner

Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
## JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

### DEPARTMENT OF TELUGU

2020-21

## STUDENT STUDY PROJECT

Title: "తెలంగాణ ఆ పాట - పరిశీలన"


Presented by:-

1. H. BALARAJU - 18033024114513 - BA EPML III
2. P. VINODACHARI - 18033024114525 - BA EPML III


PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Scanned with CamScanner

## పాట నెం. 1

pallavi:- అడినా ముడిగమ్ బాంబాయిరే
మాట పాటలు తూటాయిరే ॥2॥
అరే తెలంగాణ రాష్ట్ర సాధనాయేరే
ఇక రుష్ఖుల తరువుల మోతయిరే
రుష్ఖుల తరువుల మోతయిరే
తిరుగు బాటు పోరు బాటయిరే

॥అడినా॥

cha:- అరెరే వోరుగల్లు సూరు పోరుకు సైన్యమాయెను ॥అస్సైదుల్లా॥
పోరుకు ముందుండు పొలికేక వేసింది ॥అస్సైదుల్లా॥
అరే కార్మిక కర్షక కర్మీల జీవుల ॥అస్సైదుల్లా॥
కన్నీటి సుక్కల్ని కత్తి పిడల్ని చేసి ॥అస్సైదుల్లా॥
అరే కదన రంగానికి కచ్చేరు చేసి ॥అస్సైదుల్లా॥
స్వరాష్ట్ర సాధనకు సంరక్షణగా ఉండి ॥అస్సైదుల్లా॥

పల్లె పట్టణాల ప్రజలంత కలసి ఉద్యమానికి
మేము సిద్ధమౌతున్నారు ॥2॥

॥అడినా॥

cha-2:- ఆదిలాబాద్ తల్లి అడవి బిడ్డలంతా ||అస్సైదుల్లా||
అరే నిప్పులు గక్కిన నిప్పు రవ్వలై
అరే ఉన్న వాడికే భూమి దక్కలని ||అస్సైదుల్లా||
ఆహా తాళ్ళు కట్టి పోరు బాటా చేత బట్టి ||అస్సైదుల్లా||
అరే దొరతనపు సాముల తల్లి తలమాలని ||అస్సైదుల్లా||
ఈ దోపిడి రాజ్యాన్ని కూల్చివేయాలని ||అస్సైదుల్లా||
కొండ కోనలన్ని దద్దరిల్లేలా గిరిజన తండాలు ||అస్సైదుల్లా||
గర్జిస్తు ఉన్నాయి ||2||

||అదిరా||

cha-3:- అరే కరీంనగర్ సూరు కత్తులను నూరి ||అస్సైదుల్లా||
ఉప్పెనయ్యి లేసి ఉద్యమిస్తు నేడు ||అస్సైదుల్లా||
విజయ తిలకం దిద్ది విజయ ఢంకా మొత్తి ||అస్సైదుల్లా||
సిరిసిల్ల జిల్లా సింహ గర్జనై ||అస్సైదుల్లా||
ఈ స్వేచ్ఛ రాజకీయ నేతల నరికేయు ||అస్సైదుల్లా||
అరే సాయుధ నేల సైనికులై వారు ||అస్సైదుల్లా||
ఆహా ఆయుధమెత్తి కదులుతున్నారు సూరు ||అస్సైదుల్లా||
అంతిమ పోరుకు సిద్ధమయ్యి వారు (లా) నేడు ||2||

||అదినా||

:- పై పాట యొక్క వివరణ:- పై పాట తెలంగాణా వీరుల గూర్చి, వీరుల గూర్చి, తెలంగాణా స్వరాష్ట్రం కోసం పోరాడిన విధానాన్ని గూర్చి తెలియచేస్తుంది. తెలంగాణా పోరాటానికి మనకు ఆయుధాలు అవసరం లేదు మాటలు, పాటలే మన ఆయుధాలు

మన యొక్క త్యాగాలు అని ఈ పాట తెలియచేస్తుంది. తెలంగాణ కోసం ఎన్ని సమస్యలున్నది ఇంకా వీరంతా దళ్ళుల తరుపుల మెరుపులు మెరిపించింది, తిరుగు బాటు పోరుకు బాట వేసింది. ఆ బాటలోనే వీరంతా పోరుకు సిద్ధం అవుతుంది అంటూ, వోరుగల్లు జిల్లా పోరుకు సైన్యంతో ఉద్యమానికి సిద్ధమవుతుంది. వోరుగల్లులో ఎన్ని అవకాశాలు ఉన్న ఎలాంటి అభివృద్ధి లేని ఆంధ్రుల అధికారాన్ని కూల్చి వేయడానికి వోరుగల్లు పోరుకు పొలికేక వేసింది. కార్మిక మరియు కర్షక జీవులు ఆంధ్రుల అన్యాయ పాలనకు విసిగిపోయి కన్నీటి చుక్కల్ని కత్తి వేటల్ని చేసారు. కథన రంగానికి కదిలారు చేసారు. సొంత రాష్ట్రం సాధనకు సంరక్షణగా ఉంటాం అని పల్లె ప్రజలు మరియు పట్టణాల ప్రజలు, అభ్యర్థులు ఉద్యమానికి మేము సిద్ధమంటూ పోరాడారు. అంతే కాదు ఆదిలాబాద్ జిల్లాలోని అడవి తల్లి బిడ్డల్. నేడల్ జీవించే గిరిజన ప్రజలకు ఎలాంటి సహాయము చేయకపోగా, వారు నివసించే అడవులను. భూములను స్వాధీనం చేసుకోవాలని చూసారు. బాగా ఉన్నవారికే భూములు పట్టాలన్ని ఆంధ్రుల నివాసాన్ని సమాధి చేయాలని, భూ సామ్ములను తన్ని తరమాలని, ఈ దోపిడి రాజ్యాన్ని కూల్చివేయాలని కత్తి కట్టి పోరు జెండా చేతబట్టి కొండ కోనాలన్ని కూడా దద్దరిల్లేలా గిరిజనులు సింహ గర్జన చేసారు. కరీంనగర్ కూడా తెలంగాణ పోరుకు రక్తాలను నూరి, ఉప్పెన లాగా ఎగసిపడి ఉద్ధృతంగా ఉద్యమంలో పాల్గొంది. నుదిటిన విజయ తిలకం దిద్ది విజయం మనదే అంటూ ముందుకు సాగింది. సిరిసిల్ల జిల్లా సింహ గర్జనై గర్జించింది. ఆంధ్రుల స్వార్థ రాజకీయ నేతలను తరిమేయడానికి సాయుధ పోరాటంలో సైనికులై కదిలినారు. సాయుధ మెత్తి కదిలారు వారు ఆంధ్రుల పాలనను పారద్రోలడానికి అంతిమ పోరుకు సిద్ధమైనారు అని ఈ పాట తెలియచేస్తుంది.

Scanned with CamScanner

## పాట నెం. 2

pallavi:- పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా
పోరు తెలంగాణమా
పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా
కోట్లాది ప్రాణమా
"పొడుస్తున్న"

cha:- భూతల్లి బిడ్డలు చిగురించె కొమ్మలు
చిదిమేసిన పువ్వులు త్యాగాల గుర్తులు "హా...."
మా భూములు మాకేనని భతే భతే భతే భతే భతే భతే హా"
మా భూములు మాకేనని మర్లబడ్డ గానమా
తిరగబడ్డ రాగమా మర్లబడ్డ గానమా
తిరగబడ్డ గానమా పోరు తెలంగాణమా
"పొడుస్తున్న"

cha:- గోదావరి అలల మీద కోటి కలల గానమా
కృష్ణవేణి పరుగులకు నురుగుల నినాదమా "హా...."
మా నీళ్ళు మాకేనని భతే భతే భతే భతే భతే భతే "హా...."
మా నీళ్ళు మాకేనని కత్తుల కొలువామా
కన్నీటి గానమా "2" పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా
"పోరు తెలంగాణమా"

cha:- విడిపోయిన బంధమా చెదిరిపోయిన స్నేహమా
విరబూసిన చిత్రమా ఎదల నిండు గాయమా "హా...."
పువ్వుల పుప్పొడిల భతే భతే భతే భతే భతే భతే "హా...."
పువ్వుల పుప్పొడిల పవిత్ర బంధమా
పరమాత్ముని రూపమా పోరు తెలంగాణమా

Scanned with CamScanner

cha:- రాజరికం కత్తి మీద నెత్తుర్ల గాయమా
దొర వారి గడిలల్లో భతే భతే భతే భతే భతే భతే హా....
దొర వారి గడిలల్లో నలిగి పోయిన న్యాయమా
(ఆంధ్ర) వలస తూటాలకు చిరిగిపోయిన దేహమా ..హా..
మా పాలన భతే భతే భతే భతే భతే భతే హా,....
మా పాలన మాకేనని మారుతున్న గోళమా
అమర వీరుల స్వప్నమా ||2||

పై పాట యొక్క వివరణ:- పై పాట తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గారు పాడిన పాట. ఈ పాట ఎంతో మందిని తెలంగాణ ఉద్యమం వైపు నడిపించింది. అమర వీరులను చేసింది. నడుస్తున్న కాలంతో పాటు కదిలి పోతున్న కోట్లాది ప్రాణమా పోరు తెలంగాణమా పోరుకు సిద్ధం కండి అంటూ గద్దర్ గారు చక్కగా వర్ణించారు. భూతల్లి బిడ్డలు, చిగురించే కొమ్మల లాంటి వాళ్ళు ఈ తెలంగాణ బిడ్డలు ఈ ఆంధ్రుల పరిపాలనలో చిదిమేసిన పువ్వులై పోతున్నారు, వారు త్యాగాలకు గుర్తులుగా నిలుస్తారు. మా భూములు మాకే అంటూ తెలంగాణ ప్రజలు మట్టి బట్టారు. తిరగబడ్డారు రాగమై-గానమై తిరగబడ్డారు అంటూ ఈ పాటలో తెలియచేసారు. గోదావరి నది వచ్చినప్పుడు మన పంటలు పండుతాయి, మన బ్రతుకులు బాగు పడతాయని తెలంగాణ ప్రజలు అనుకున్నారు కానీ ఆంధ్రుల పాలనలో ఆ నీళ్ళు మన పంటలకు రాకుండా మళ్ళించారు అందుకని మా నీళ్ళు మాకేనని, మా నీళ్ళు మాకే కావాలని కత్తులతో కొట్లాడుతూ -డాలి. కన్నీటితో గానం పాడండి అని గద్దర్ గారు తెలియచేసారు. ఈ ఆంధ్రుల పాలనలో బంధాలు విడిపోయాయి, స్నేహాలు చెదిరిపోయాయి. ఎవరు ఎవరికి కాకుండా అయ్యారు. ఎదల నిండు గాయాలు ఉన్నాయి. పువ్వులాంటి పవిత్రమైన పుస్తకంతో తెలంగాణను పోల్చారు గద్దర్. అలాగే పరమాత్మని రూపంతో పోల్చారు. ఆంధ్రుల రాజరికం కత్తుల మీద నెత్తుర్లు నదులై పారుతున్నాయి. పల్లెలు గాయాలతో నిండిపోతున్నాయి. దొరల గడిలల్లో న్యాయం నలిగి పోయింది. ఆంధ్రుల తూటాలకు ఎన్ని ప్రాణాలు ఎగిరిపోయాయి. ఇవన్నీ వద్దు మా పాలన మేమే చేసుకుంటాం అంటూ తెలంగాణ ప్రజలు పోరాడుతున్నారు ఇది మాకొరకే కాదు అమర వీరుల స్వప్నం అంటూ గద్దర్ గారు ఈ పాటలో చక్కగా తెలియచేసారు.

Scanned with CamScanner

## పాట నెం. 3

pallavi:- వత్తనని చెప్పుడేంది తెలంగాణ
ఇగో అగో అనుడేంది తెలంగాణ ॥2॥

cha:- అరవై ఏండ్ల నుండి మనల అరిగోస పెడుతుండ్రు
నమ్మకముంటూ పోతుంటే నట్టేట ముంచుతుండ్రు
నట్టేట ముంచుతుండ్రు ఛల్...
వాని ఆస్తి ఏమన్న ఇయ్యమన్నమా
వానయ్య ఆస్తి ఏమన్న అడుగుతున్నమా ॥2॥

॥వత్తనని॥

cha:- పచ్చ రుమాల్ కొని వత్తే పాపం పోనీతే అంటే
పట్నం మాదేనంటూ పరేషాను చేస్తుండ్రు
పరేషాను చేస్తుండ్రు ఛల్...
పట్నం మీదంటే మీ పళ్ళు పీకుతాం
పరేషాను చేస్తిరంటే తరిమి కొట్టుతాం ॥2॥

॥వత్తనని॥

పాట యొక్క వివరణ:- పై పాటలో తెలంగాణ ప్రజలు ఆంధ్రులను మా తెలంగాణను మాకివ్వండి, మా పాలన మాకివ్వండి అనే దాని గురించి చక్కగా తెలియచేస్తుంది. ఆంధ్రుల అన్యాయాలను, భరించలేక మాకు స్వరాష్ట్రం కావాలని ఎన్నో సార్లు అడిగినా కూడా వాళ్ళు ప్రతి సారి అప్పుడు ఇస్తాం. ఇప్పుడు ఇస్తాం

అని చాటారు. అప్పటికే విసిగిపోయిన ప్రజలు ఉద్యమానికి సిద్ధమయ్యారు. అసలు ఆంధ్రులు మన రాష్ట్రానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడి, మన నీళ్ళు, నిధులు, నియామకాలు మనకు దక్కకుండా చేస్తున్నారు. వాళ్ళే ఎక్కడ నుండో మన పై అధికారం చెలాయిస్తూ అన్యాయాలు చేస్తున్నారు. ఓపిక పడుతూ ఉంటే వాళ్ళు మన ఓపికను పరీక్షిస్తున్నారు. మా రాష్ట్రం మాకివ్వడానికి ఎందుకు మీకు ధీమా? మీ ఆస్తులు అడిగామా లేదా మీ అయ్యల ఆస్తులేమన్న ఇమ్మన్నామా? అప్పట్లో మీరు వలస వస్తే పోనీలే పాపం అని వదిలేస్తే ఇప్పుడు పట్నాలన్నీ మావే, మేమే అధికారులం మేమే లీడర్లు అని పెత్తనం చెలాయిస్తున్నారు. పట్నం ఏదంటే మీ పళ్ళు పీకుతాం. లేదు కాదు అంటే మిమ్మల్ని తరిమి తరిమి కొడతాం అని తెలంగాణా ప్రజల నినాదమయింది.

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
# JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

## DEPARTMENT OF TELUGU

2020-21

## STUDENT STUDY PROJECT

Title: "మహాకవి శ్రీశ్రీ"


Presented by:-

1. E. LAKSHMI - 18033024114509 - BA EPML III yr
2. D. Lavanya - 18033024114507 - BA EPML III yr
3. Gavvala. Anitha - 18033024114511 - BA EPML III yr


PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Scanned with CamScanner




Scanned with CamScanner

శ్రీశ్రీ రచించిన సంచలన కవితా సంకలనం **మహా ప్రస్థానం**, ఇది వెలుబడిన తరువాత తెలుగు సాహిత్యపు ప్రస్థానానికే ఓ దిక్సూచిలా వెలుగొందినది, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహా ప్రస్థానానికి ముందు, మహా ప్రస్థానానికి తరువాత' అని విభజించవచ్చు అని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ఇది ఒక అభ్యుదయ కవితా సంపుటి. దీనిలో మొత్తం నలభై కవితలు ఉన్నాయి. ఇందులో శ్రీశ్రీ కార్మిక కర్షిక శ్రామిక వర్గాలను ఉత్తేజితులను చేస్తూ, నూతనోత్సాహం కలిగిస్తూ, ఉర్రూతలూగిస్తూ గీతాలు వ్రాసినాడు. ఇది తెలుగు కవితకే ఓ మార్గదర్శి అయినది. మహా ప్రస్థానం కవితా సంపుటికి యోగ్యతాపత్రం శీర్షికన ఉన్న ముందుమాట ప్రముఖ తెలుగు రచయిత గుడిపాటి వెంకట చలం వ్రాసినారు.

మహాప్రస్థాన కవితల రచన మొత్తంగా 1930 దశకంలో జరిగింది. మరీ ముఖ్యంగా 1934కూ 1940కీ నడుమ వ్రాసినవాటిలో గొప్ప కవితలను ఎంచుకుని 1950లో ప్రచురించారు శ్రీశ్రీ. ఈ కవితలు తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవిత్వమనే కవితావిప్లవాన్ని సృష్టించడానికి ఒకానొక కారణంగా భావించారు.[1] శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని విశ్లేషిస్తూ వెలువడిన అనేక వ్యాసాల పరంపరలో అద్దేపల్లి రామమోహనరావు వ్రాసిన శ్రీశ్రీ కవితాప్రస్థానం పేర్కొనదగింది.

Scanned with CamScanner

1930 దశకం ప్రపంచవ్యాప్తంగా ఆర్థికమాంద్యం వల్ల నిరుద్యోగులైన యువకుల జీవితాలు మొదలుకొని చిరుద్యోగుల వరకూ సమాజంలోని అనేకమైన వర్గాల జీవితాలు అల్లకల్లోలమైన సమయం. ఆ కాలాన్ని ఆకలి ముప్పైలు (హంగ్రీ థర్టీస్) అని పిలిచారు. ఈ దశలో వ్యక్తిగతంగానూ, సాంఘికంగానూ శ్రీశ్రీ చుట్టూ జరిగిన సాంఘిక పరిణామాలు ఆయన రచనా వస్తువులను నిర్దేశించాయి. రచనా క్రమంలో కూడా మొదట పద్యాలను భావకవుల ప్రభావం వ్రాస్తున్న శ్రీశ్రీ క్రమంగా ఇతర భాషల్లో వస్తున్న ప్రక్రియాపరమైన మార్పులు అర్థం చేసుకుంటూ ఒకానొక పరిపక్వమైన దశకు చేరుకున్నారు. అలాంటి స్థితిలో 1934 నుంచి 1940 వరకూ తాను రాసిన కవితల్లోని ఉత్తమమైన, మానవజాతి ఎదుర్కొంటున్న బాధల గురించి, క్రొత్తగా వెలువడాల్సిన సాహిత్యం గురించి వ్రాసిన కవితలను మాత్రం తీసుకుని 1950ల్లో ప్రచురించారు.

సంకలనంగా కాక విడివిడిగా ప్రచురణ పొందిన, వేర్వేరు కవితావేదికలపై కవితాగానం చేస్తున్న దశలోనే మహాప్రస్థానంలోని కవితలు పేరు ప్రఖ్యాతులు పొందాయి. *కవితా! ఓ కవితా!!*ను నవ్యసాహిత్య పరిషత్తు వేదికపై తన ధోరణిలో గొణుగుడు లాంటి స్వరంతో చదువుతుండగా అదే వేదికపై అధ్యక్షునిగా కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఉన్నారు. తొలినాళ్ళలో శ్రీశ్రీకి అభిమానపాత్రుడైనవాడు, అప్పటికే గొప్పకవిగా పేరు సంపాదించినవాడు విశ్వనాథ సత్యనారాయణ కవిత పూర్తవుతుండగానే తడిసిన కన్నులతో వేదికపైన అటు నుంచి ఇటు నడచుకుంటూ వచ్చి కౌగలించుకుని ప్రస్తుతించారు. కాకినాడలో కమ్యూనిస్టు యువకుల మహాసభలో శ్రీశ్రీ చదివిన గేయం కూడా ఇందులో ఉంది. దానిని విని అడవి బాపిరాజు, శ్రీరంగం నారాయణబాబు దానిని అనుకరించే ప్రయత్నాలు చేయగా, ముద్దు కృష్ణ తన పత్రికయైన జ్వాలలో పట్టుపట్టి

Scanned with CamScanner

చురించుకున్నారు. జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి పాడి
నిపించగా చలం కన్నీళ్ళు పెట్టుకునేలా చేసిన చేదుపాట అనే
యం కూడా ఇందులో చేరింది. సంకలనంగా ప్రచురణకు ముందే
ందులోని చాలా కవితలను అడవి బాపిరాజు, దేవులపల్లి
ృష్ణశాస్త్రి అప్పటికే చేస్తున్న సభల్లో పలువురు కవుల పాటలతో
లిపి పాడేవారు. ఆ విధంగా కూడా ఈ గీతాలు ప్రాచుర్యం
ొందాయి.

వ్యసాహిత్య పరిషత్తు వేదికపై కవితా ఓ కవితా గేయాన్ని విన్న
శ్వనాథ అక్కడిక్కడే శ్రీశ్రీని ఆర్ద్రంగా అభినందించడంతో
ాటుగా దానిని ప్రచురిస్తానని అన్నారు. ఆ గ్రంథానికి పీఠిక
లమే రాయాల్సిందని మరో రచయిత చింతా దీక్షితులు ద్వారా
బురుపెట్టారు. అయితే చలం ముందుమాటగా యోగ్యతా పత్రం
ాసినా విశ్వనాథ వారు కారణాంతరాల వల్ల
ప్రచురించలేకపోయారు. 1950న మహాప్రస్థానం
మొట్టమొదటిసారిగా నళినీకుమార్ ఆర్థిక సహాయం ప్రచురణ
పొందింది. నళినీమోహన్ పూర్తిపేరు ఉండవల్లి సూర్యానారాయణ.
ఈ పుస్తకాన్ని 1938లో అకాల మరణం పొందిన శ్రీశ్రీ స్నేహితుడు,
సాహిత్యకారుడు కొంపెల్ల జనార్ధనరావుకు అంకితమిచ్చారు.[2]

Scanned with CamScanner

## ఇతివృత్తాలు

మహాప్రస్థానం గేయాల్లోని ఇతివృత్తాలు ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా మానవజాతి ఎదుర్కొంటున్న బాధలు, వీటికి నేపథ్యంగా ఉన్న చారిత్రిక పరిణామాలు, పీడితుల పక్షాన నిలవాల్సిన కవికి అవసరమైన లక్షణాలు, నూతనమైన ఈ అంశాలపై రావాల్సిన కవిత్వమూ, తన కవిత్వానికి లక్షణాలు, పీడితులను ఇంకా పీడించేందుకు సహాయకారిగా ఉండే తాత్త్వికతలపై తిరుగుబాటు వంటివి ఉన్నాయి. వీటన్నిటికీ మూలమైన నేపథ్యంగా తన కవితాతాత్త్వికతనీ, దానికి వెనుకనున్న సంఘర్షణనీ అపురూపంగా వెల్లడించిన కళాఖండమైన **కవితా ఓ కవితా** కూడా ఉంది.

మొదటి గేయం మహాప్రస్థానం. అదొక కవాతు పాట లాంటిది. *పదండి ముందుకు పదండి త్రోసుకు* అంటూ ప్రబోధించే ఈ గేయం *హరోం! హరోం హర! హరోం! హరోం హర! హర! హర! హర!* అంటూ యుద్ధనినాదం చేసుకుంటూ కదలమన్నాడు. ఐ గేయంలో తాను *స్మరిస్తే పద్యం, అరిస్తే వాద్యం* అని చెప్పుకున్నారు, *నా మహోద్రేకాలు భవభూతి శ్లోకాలు, పరమేష్ఠి జూకాలు* అంటూ తన గురించి వ్రాసుకున్నారు. దీనిని విమర్శకులు నిర్ద్వంద్వంగా, నిరాఘాటంగా చేసుకున్న ఆత్మస్తుతిగా పేర్కొన్నారు. మూడో కవిత జయభేరి. *నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిస్తాను* అంటూ సాగే ఈ గేయంలో తన వల్ల అయ్యేది తాను చేయగలగడం మొదలుకొని తుదకు ఆ తానే *భువన భవనపు బావుటానై పైకి లేస్తానని, నా కుహూరుతశీకరాలే, లోకమంతా జల్లులాడే, ఆ ముహూర్తా లాగమిస్తాయి* అన్నారు.

Scanned with CamScanner

1. అభ్యుదయం

2. వ్యత్యాసం

3. మిథ్యావాది

4. కవితా! ఓ కవితా !

5. జ్వాలా తోరణం

6. మానవుడా !

7. దేనికొరకు ?

8. పేదలు

9. గర్జించు రష్యా !

10. నిజంగానే ?

11. నీడలు

12. జగన్నాథుని రథచక్రాలు

Scanned with CamScanner

# M.A.L.D. GOVT. DEGREE COLLEGE, GADWAL,
## JOGULAMBA GADWAL(Dist)

Affiliated to Palamuru University, Mahabobnagar

### DEPARTMENT OF TELUGU

2020-21

## STUDENT STUDY PROJECT

Title: "శ్రీనాథుని జీవితం - రచనలు"

Presented by:-

1. Telugu Bheemesh - 18033024114528 - BA EPML III yr
2. Noorbasha - 18033024114523 - BA EPML III yr

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

Scanned with CamScanner




శ్రీనాథుడు

| | |
|---|---|
| **పుట్టిన తేదీ, స్థలం** | 1365<br>నెల్లూరు గుంటూరు సరిహద్దు ప్రాంతం ఇప్పటి ప్రకాశం జిల్లా, ప్రకాశం ప్రాంతము, ఆంధ్రప్రదేశ్, భారతదేశం[1][2][3][4] |
| మరణం | 1441 (కపిలేశ్వర గణపతి కోస్తాంధ్రని గెలిచాక.[5] (80 ఏళ్ల పై వయస్సులో)<br>బొడ్డేపల్లి కృష్ణా నది వడ్డున |
| **వృత్తి** | కవి |

చిన్నారి పొన్నారి చిఱుత కూఁకటినాఁడు రచియించితి మరుత్తరాట్చరిత్ర - బాల్యములోనే బృహత్కావ్యాన్ని రచించిన ప్రౌఢ కవి **శ్రీనాథుడు**. వీరి రచనలలో వీరి వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. పాండిత్య గరిమతో అచంచల ఆత్మవిశ్వాసం మూర్తీభవించిన నిండైన విగ్రహం వారి రచనలు చదువుతూ ఉంటే గోచరిస్తుంది.

Scanned with CamScanner

## ^ రాజాశ్రయం

శ్రీనాధుడు 15వ శతాబ్దమున జీవించాడు. వీరు కొండవీటి ప్రభువు పెదకోమటి వేమారెడ్డి ఆస్థాన కవి. విద్యాధికారి. ఈ కాలమందు ఎందరో కవిపండితులకు రాజాశ్రయం కల్పించారు. శ్రీనాధుడు రెడ్డిరాజుల కడనున్న విద్యాధికారి అన్నమాట లోక విదితం. అద్దంకి రెడ్డిరాజులు క్రమముగా కొండవీడు, రాజమహేంద్రవరములలో రాజ్యమేలినారు. శ్రీనాధభట్ట సుకవి కొన్నాళ్ళు విస్తృతముగా ఆంధ్రదేశముననే కాక కర్ణాటక ప్రాంతమునందు కూడ సారస్వత యాత్రలు నెరపి తన భాషకు ఎనలేని సేవ చేసినాడు. శ్రీనాధామాత్యుని తాతగారు కమలనాభామాత్యుడు తన మనుమని ముద్దు పలికులలో ఇట్లు వర్ణించినాడు "కనకక్ష్మాధర ధీరు, వారిధి తటీ కాల్ పట్టణాధీశ్వరున్ అనుగుందాత, కమనాభామాత్య చూడామణిన్" సాగర తటమునందున్న కాల్ పట్టణమునకు అధిపతి కమలలాభామాత్యుడు నేటి ప్రకాశం జిల్లా గుండ్లకమ్మనదికి దక్షిణ తటమున బంగాళాఖాతమునకు పడమరగా సుమారు ఇరువది కిలోమీటర్ల దూరములోనున్న నేటి ఊరు కొలచనకోట. ఈ కొలచనకోట యే కొలసనకోట (కాల్ సనకోట) అదే శ్రీనాధుని జన్మస్థలమని పలువురి చరిత్రకారుల అభిప్రాయము. ఈ కాల్పట్టణం ఆ సమీపంలోని పాదర్తి అని మరికొందరు అందురు. ఏది ఎమైనా శ్రీనాధుడు ప్రకాశం సీమలోనివాడని, జన్మస్థలము ఈ ప్రాంతములోనే జరిగినదని తెలియుచున్నది.

Scanned with CamScanner

## ఘనత - బిరుదులు

డిండిమభట్టు అనే పండితుని వాగ్యుద్ధంలో ఓడించి అతని కంచుఢక్కను పగుల గొట్టించాడు. ఈతనికి కవిసార్వభౌముడను బిరుదము ఉంది.

## రచనలు

ఇతను ఎన్నో కావ్యాలు రచించాడు. వాటిలో కొన్ని: భీమఖండము, కాశీ ఖండము, మరుత్తరాట్చరిత్ర, శృంగార నైషధము మొదలగునవి. ఈయన వ్రాసిన చాటువులు ఆంధ్రదేశమంతా బహు ప్రశస్తి పొందాయి.

- మరుత్తరాట్చరిత్ర
- శాలివాహన సప్తశతి
- శృంగార నైషధము[6]
- భీమేశ్వర పురాణము
- ధనుంజయ విజయము
- కాశీ ఖండము
- హర విలాసము
- శివరాత్రి మాహాత్మ్యము
- పండితారాధ్య చరిత్రము
- నందనందన చరిత్రము
- మానసోల్లాసము
- పల్నాటి వీరచరిత్రము
- క్రీడాభిరామము

Scanned with CamScanner

## శ్రీనాథుని చాటువులు

శ్రీనాథమహాకవి చాటుపద్యాలకు ప్రసిద్ధి. ఆయన వ్రాసిన ఒకటి రెండు చాటువులనైనా చెప్పుకోకపోతే విషయానికి సమగ్రత చేకూరదు. మచ్చుకి దిగువ రెండుపద్యాలూ అవధరించండి.

కుల్లాయుంచితి, కోకసుట్టితి, మహాకూర్పాసమున్ బెట్టితిన్,
వెల్లుల్లిన్ తిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా
చల్లాయంబలి ద్రావితిన్, రుచులు దోసంబంచు పోనాడితిన్,
తల్లీ! కన్నడ రాజ్య లక్ష్మి! దయలేదా? నేను శ్రీనాథుడన్ .

కవితల్ సెప్పిన పాడనేర్చిన వృధాకష్టంబె, యీ భోగపుం
జవరాండ్రెగద భాగ్యశాలినులు, పుంస్త్వంబేటికే పోగాల్పనా ?
సవరంగాసొగసిచ్చి, మేల్ యువతి వేషంబిచ్చి పుట్టించుచో
యెవరేనిన్ మదిమెచ్చి ధనంబులిత్తురుగదా నీరేజపత్రేక్షణా!

నీలాలకా జాల ఫాల కస్తూరికా
తిలకంబు నేమిట దిద్దువాడ
నంగనాలింగనా నంగ సంగర మర్మ
శీకరం బేమిట జిమ్ముమవాడ
మత్తేభగామినీ వృత్తస్తనంబుల
నెలవంక లేమిట నిల్పువాడ
భామామణీ కచాభరణ శోభితమైన
పాపట నేమిట బాపువాడ
ఇందుసఖులను వేప్రొద్దు గ్రింది పరిచి
కలికి చెంగల్వ రేకుల కాంతి దనరి
... అహహా
పోయె నా గోరు తన చేతి పోరు మాని

Scanned with CamScanner

ఒకసారి శ్రీనాథ కవిసార్వభౌములు పల్నాటిసీమ కు వెళ్లారు. అక్కడి నీటి ఎద్దడి చూసి ఈ కంద పద్యాన్ని చాటువుగా చెప్పేరట

సిరిగలవానికిజెల్లును
తరుణులు పదియారువేలుతగపెండ్లాడన్
తిరిపెమునకిద్దరాండ్రా
పరమేశాగంగవిడువు పార్వతిచాలున్

Scanned with CamScanner

Scanned with CamScanner

శ్రీనాథుని అంతిమ దినాలు బహు దుర్భరంగా గడిచాయి. కొండవీటి ప్రాభవంతో పాటు శ్రీనాథుని ప్రభ మసకబారింది. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టేయి. కృష్ణాతీరాన ఉన్న బొడ్డుపల్లి గ్రామాన్ని గుత్తకు తీసుకొని శిస్తు కట్టని కారణంగా ఆయన భుజంపై ఊరిబయటనున్న శిలను ఉంచి ఊరంతా తిప్పారని ఆయన చాటు పద్యం ద్వారా తెలుస్తుంది.

కృష్ణవేణమ్మ గొనిపోయె నింత ఫలము
బిలబిలాక్షులు తినిపోయె తిలలు పెసలు
బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి
నెట్లు చెల్లింతు సుంకంబు నేడు నూర్లు?

దీనారటంకాల దీర్థమాడించితి
  దక్షిణాధీశు ముత్యాలశాల,
పలుకుతోడై తాంధ్రభాషా మహాకావ్య
  నైషధగ్రంథ సందర్భమునకు,
పగులగొట్టించి తుద్భట వివాద ప్రౌఢి
  గౌడడిండిమభట్టు కంచుఢక్క,
చంద్రభూష క్రియాశక్తి రాయలయొద్ద
  పాదుకొల్పితి సార్వభౌమ బిరుద,
మెటుల మెప్పించెదో నన్ను నింకమీద
రావు సింగ మహీపాలు ధీవిశాలు
నిండుకొలువున నెలకొనియుండి నీవు
సకలసద్గుణ నికురంబ! శారదాంబ!

Scanned with CamScanner

కపరాజుకంఠంబు కౌగలించనుగదా
  పురవీధినెదురెండ బొగడదండ,
సార్వభౌముని భుజాస్కంధ మెక్కెనుగదా
  నగరివాకిటనుండు నల్లగుండు,
ఆంధ్రనైషధకర్త యంఘ్రి యుగ్మంబున
  దగలియుండెనుగదా నిగళయుగము,
వీరభద్రారెడ్డి విద్వాంసుముంజేత
  వియ్యమందెనుగదా వెదురుగొడియ,
కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాక్షులు తినిపోయె తిలలుపెసలు
బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి
నెట్లుచెల్లింతు టంకంబు లేడునూర్లు?

కాశికావిశ్వేశు గలసె వీరారెడ్డి
  రత్నాంబరంబు లే రాయడిచ్చు?
కైలాసగిరి బండె మైలారువిభుడేగె
  దినవెచ్చ మేరాజు దీర్పగలడు?
రంభ గూడె తెనుంగురాయరాహుత్తుండు
  కస్తూరి కేరాజు ప్రస్తుతింతు,
స్వర్గస్థుడయ్యె విస్సన్నమంత్రి మరి హేమ
  పాత్రాన్న మెవ్వని పంక్తి గలదు?
భాస్కరుడు మున్నె దేవునిపాలి కరిగె
కలియుగంబున నికనుండ కష్టమనుచు
దివిజకవివరు గుండియల్ దిగ్గురనగ
నరుగుచున్నాడు శ్రీనాథు డమరపురికి.

Scanned with CamScanner

Scanned with CamScanner

## వ్యక్తిత్వం

ాటు పద్యాల్లో కనిపించే శ్రీనాథుడి వ్యక్తిత్వం ఇది -

1. ఆయన విశాల లోక సంచారి, ఐక్యాంధ్ర సామ్రాజ్యపు సరిహద్దులేమిటో తొలిగా చూపిన వాడు (వెల్చేరు ప్రతిపాదన ప్రకారం)
2. సౌందర్యారాధకుడు, మహా రసికుడు, సరసుడు
3. భోజనప్రియుడు
4. సర్వ స్వాతంత్రుడు, దేవుణ్ణైనా లెక్కచెయ్యని వాడు
5. విలాసి, జీవితాన్ని విపరీతంగా ప్రేమించి అనుభవించిన వాడు
6. బాహ్యప్రేరణలకు వెంటనే స్పందించే వాడు
7. అసౌకర్యాలను భరించలేని వాడు
8. కులమత విభేదాలు లేనివాడు
9. సున్నిత మనస్కుడు
10. గొప్ప చమత్కారి

Scanned with CamScanner

ాథుడు తన గ్రంథాలతో ఎంతగా లబ్ధప్రతిష్ఠుడయాడో
ాటువుల ద్వారా కూడా అంతే. ఐతే శ్రీనాథుడివిగా
ప్పబడేవన్నీ ఆయన చెప్పినవేనా అనేది ఎవరూ తేల్చలేని
షయం. కాని, రసవేత్తలైన పాఠకుల దృష్టిలో శ్రీనాథుడి వ్యక్తిగత
వనచిత్రణని చూపిస్తాయివి. ఈ చాటుపద్యాలలో కనిపించే
నాథుడు ఎంతో ఆధునిక భావాలున్నవాడు. ఈ కాలపు
మాజంలో హాయిగా ఇమిడిపోగలవాడు. ఆనాటి సమాజానికి
యన జీవనశైలి మింగుడుపడనిదై ఉండాలి. అందుకే అంతటి
హానుభావుడూ చివరిదశలో ఎన్నో ఇక్కట్లకు గురయ్యాడు.
వరూ ఆయన్ని ఆదుకోవటానికి రాలేదంటే తన బంధుమిత్రులక
ంత దూరమయాడో తెలుస్తుంది. సర్వస్వతంత్రుడిగా,
రంకుశుడిగా జీవితాన్ని తన మనసుకు నచ్చిన రీతిలో
ాగించిన శ్రీనాథుడి మూలంగా మనకు మిగిలిన సంపదలో
ుఖ్యభాగం ఈ చాటువులు.

Scanned with CamScanner